# అఖండ భూమి
AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 295 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 08-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,





2014 నాటి కేసు దర్యాప్తు నీరుగార్చేందుకే ఈ చర్యలని అనుమానాలు



నేను రాలేను.. రేవంత్‌కు మమతాబెనర్జీ లేఖ

## భారత్, చైనాలు మా సన్నిహిత మిత్రులు



భారత్, చైనాలు తమకు సన్నిహిత మిత్రదేశాలంటూనే ఆ రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో జోక్యం చేసుకునే హక్కు తమకు లేదన్న రష్యా అధ్యక్షుడు పుతిన్ వ్యాఖ్యలను చైనా మీడియా ప్రముఖంగా ప్రచురించింది.

బీజింగ్: భారత్, చైనాలు తమకు సన్నిహిత మిత్రదేశాలంటూనే ఆ రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో జోక్యం చేసుకునే హక్కు తమకు లేదన్న రష్యా అధ్యక్షుడు పుతిన్ వ్యాఖ్యలను చైనా మీడియా ప్రముఖంగా ప్రచురించింది. పుతిన్ భారత్ పర్యటనకు పెద్దగా ప్రాముఖ్యం ఇవ్వని చైనా ఈ విషయాన్ని మాత్రం హైలైట్ చేసుకుంది. రష్యాకు ఇటీవలి కాలంలో బాగా దగ్గరైన మిగతా 2లో

## 30 దేశాల పౌరులపై నిషేధానికి అమెరికా సన్నాహాలు

ఇప్పటికే 19 దేశాల పౌరులపై అమెరికాలో ఆంక్షలు

మరికొన్ని దేశాలపై నిషేధానికి ట్రంప్ ఆదేశాలు

నిర్ధారించిన హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోయెమ్



అమెరికా తమ దేశంలోకి అడుగు పెట్టకుండా మరికొన్ని దేశాల పౌరులపై ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతోంది. అమెరికా పౌరుల భద్రత పేరుతో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం స్పష్టం చేసింది. అమెరికా తమ పౌరుల భద్రత పేరుతో పలు దేశాలను, మిగతా 2లో

## ప్రజా సమస్యలపై చర్చ వీధుల్లో కాదు సభలోనే జరగాలి

అసెంబ్లీకి వచ్చి చర్చించాలని జగన్‌కు మంత్రి అచ్చెన్నాయుడు సవాల్

ప్యాలెస్‌లకు పరిమితమై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శ

తమ ప్రభుత్వం పారదర్శక చర్చకు సిద్ధంగా ఉందని స్పష్టీకరణ

వైసీపీ అధినేత జగన్ పై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

దమ్ము, ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలని సవాల్ విసిరారు.



వైసీపీ అధినేత జగన్ పై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దమ్ము, ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలని సవాల్ విసిరారు. బయట ఉండి నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని అన్నారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సింది అసెంబ్లీలో అని, వీధుల్లో కాదని హితవు పలికారు. "జగన్ రెడ్డి కి నా సవాల్! బయటి రోడ్లపైన, కేసుల మాటున జైలు ఆవరణలో, లేక ప్యాలెస్‌లలో కూర్చుని అసంబద్ధమైన ఆరోపణలు చేయడం, నిరాధారమైన గందరగోళపు ప్రచారాలు సృష్టించడం మీ విధ్వంసక సిద్ధాంతం కావచ్చు. కానీ, ప్రజలు ఎన్నుకున్న మాకు చట్టంపై, మిగతా 2లో

## ఆలయాల నిర్వహణకు సనాతన ధర్మ రక్షా బోర్డు ఏర్పాటు చేయాలి

తిరుప్పరన్‌కుండ్రంలో కార్తీక దీపం వెలిగించడంలో అడ్డంకులు

హిందువులను చులకనగా చూస్తున్నారన్న ఆవేదన

కులం, ప్రాంతం పేరుతో విడిపోతే హిందూ ధర్మానికి నష్టమని వెల్లడి

అడవిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గిరిజనుల ఆదాయ మార్గాలను పెంచే దిశగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు పలు సూచనలు చేశారు.

గిరిజన అభివృద్ధి, ఎకో టూరిజం, అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు

అటవీ, ఆర్గానిక్ ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని, వాటి తయారీ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా గిరిజనుల ఆదాయాన్ని గణనీయంగా పెంచవచ్చని పవన్ తెలిపారు.

ఏజెన్సీలోని జలపాతాలు, అటవీ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి ఎకో టూరిజం ద్వారా స్థానిక యువతకు ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆదేశించారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్యాన పంటల సాగును జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయాలని ఆయన సూచించారు.

దీనివల్ల రైతులకు, కూలీలకు ప్రయోజనం చేకూరుతుందని, ఏజెన్సీలో ఆర్థిక వృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.


**మన దేశంలో హిందువులకే అవమానాలు: పవన్ కల్యాణ్ ఆవేదన**

**ఎకో టూరిజం, ఉద్యాన పంటల ద్వారా ఉపాధి కల్పనకు సూచన**

**ఉపాధి హామీ పథకంతో ఉద్యాన పంటల అనుసంధానం**

**ఏజెన్సీలో సినిమా షూటింగ్‌లను ప్రోత్సహించాలి**

**కోర్టులో గెలిచినా ఆచారాన్ని కోల్పోయాం**





అడవిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గిరిజనుల ఆదాయ మార్గాలను పెంచే దిశగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు పలు సూచనలు చేశారు. గిరిజన అభివృద్ధి, ఎకో టూరిజం, అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్ వంటి మిగతా 2లో

## సీఎం అవుతాడని నేను నమ్మిన పవన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం



- పవన్ సీఎం అవుతారని బలంగా నమ్మానన్న ఉండవల్లి
- కోనసీమకు తెలంగాణ దిష్టి అనే వ్యాఖ్యలు దురదృష్టకరం అని వెల్లడి
- డిప్యూటీ సీఎం హోదాలో అలాంటి మాటలు తగదంటూ హితవు
- చంద్రబాబు తన వ్యాపారాలను ఏపీకి ఎందుకు తేలేదని ప్రశ్న
- వైసీపీని ఓడించడమే కూటమి ఏకైక లక్ష్యమని వ్యాఖ్య
- బాబు సొంత పెట్టుబడులు ఏపీలో ఎందుకు పెట్టరు?: ఉండవల్లి

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అవుతారని తాను బలంగా మిగతా 2లో

## ప్రపంచం మందగమనం గురించి మాట్లాడుతున్న తరుణంలో మనం వృద్ధి దిశగా పయనిస్తున్నాం



- ప్రతి రంగంలో మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారన్న ప్రధానమంత్రి
- భారతదేశ అభివృద్ధిలో నారీ శక్తి పాత్ర పెరిగిందన్న నరేంద్ర మోదీ
- భారతదేశం ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోందని వెల్లడి

ప్రపంచం ఆర్థిక మందగమనం గురించి మాట్లాడుతున్న ప్రస్తుత తరుణంలో మిగతా 2లో

## 'అమరావతి.. అంతులేని కథ.. పోలవరం.. ముగింపు లేని కథ'

**41 మీటర్లకే పూర్తి చేస్తుంటే కూటమి నేతలు ఏం చేస్తున్నారు?**

పోలవరాన్ని చంద్రబాబు సర్వనాశనం చేశారని.. దాన్ని బ్యారేజికే పరిమితం చేశారంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు

ఇప్పుడు చంద్రబాబు, వారి కేంద్ర మంత్రులు గుడ్డి గుర్రాలకి పళ్లు తోముతున్నారా? అని మండిపడ్డారు.



పోలవరాన్ని చంద్రబాబు సర్వనాశనం చేశారని.. దాన్ని బ్యారేజికే పరిమితం చేశారంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. మిగతా 2లో

## ప్రపంచంలోనే సినిమా అత్యంత చౌకైన వినోదం

**సావిత్రి లాంటి నటీమణులు ఇప్పుడెక్కడున్నారు?**

మహానటి సావిత్రి 90వ జయంతి వేడుకల్లో పాల్గొన్న వెంకయ్యనాయుడు

నేటి సినిమాల్లో కుటుంబ విలువలు, కథానాయికల ప్రాధాన్యం తగ్గిపోయిందన్న ఆవేదన

'బలగం' వంటి చిన్న చిత్రాలను ప్రశంసించిన మాజీ ఉపరాష్ట్రపతి

వినోదంతో పాటు సందేశం ఇచ్చే చిత్రాలు తీయాలని దర్శక-నిర్మాతలకు పిలుపు





ప్రపంచంలోనే అత్యంత చౌకైన వినోదం సినిమా అని, 'మంచి' కథతో చిత్రం తీస్తే తనతో సహా ప్రేక్షకులందరూ ఆదరిస్తారని భారత మిగతా 2లో

## గాంధీ, నెహ్రూలపై బీజేపీ విష ప్రచారం





- మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ టార్గెట్‌గా బీజేపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు
- గాంధీ, నెహ్రూలపై విష ప్రచారం చేయాలని మొదటి నుంచి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు.

మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ టార్గెట్‌గా బీజేపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ మిగతా 2లో

## సోనియా ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఎలా అమలు చేస్తుంది?

తెలంగాణ భవన్‌లో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలో ప్రపంచంలోనే అత్యంత కుబేరులు ఉన్నారని, అలాగే అత్యంత పేదరికం కూడా ఉందని అన్నారు.

'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని వ్యాఖ్యానించారు.

ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లలో భాగంగా కొత్త సంస్కరణలు తెస్తున్నారని, అయితే.. సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందేనని కేటీఆర్ కామెంట్స్ చేశారు.

సిరిసిల్ల నేత కార్మికులను ఆదుకునేందుకు పదేళ్లలో రూ. 3500 కోట్ల మేర బతుకమ్మ చీరల తయారీకి కేసీఆర్ ఆర్డర్ ఇచ్చారని అయితే, కొందరు పిచ్చోళ్లు తెలియక ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు.

ప్రతిపక్షంలో ఉండగా నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తరపున ఆర్థిక సాయం చేశారన్నారు.

**అందువల్లే ఇప్పుడు ఇండిగో సమస్య వచ్చింది: కేటీఆర్**

**ఇక్కడి నుంచే పోరాటం మొదలుపెడదాం**

**పదేళ్లలో రూ. 3500 కోట్లు**



హైదరాబాద్: తెలంగాణ భవన్‌లో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలో ప్రపంచంలోనే అత్యంత కుబేరులు ఉన్నారని, అలాగే అత్యంత పేదరికం కూడా ఉందని అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని వ్యాఖ్యానించారు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లలో భాగంగా కొత్త సంస్కరణలు తెస్తున్నారని, మిగతా 2లో

## పారిశ్రామిక వాడల భూములను అమ్మితే అందులో 20% కార్మికులకు ఇవ్వాలి



- నేడు జరిగిన ట్రేడ్ యూనియన్ ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశంలో మల్లారెడ్డి పాల్గొన్నారు.
- పారిశ్రామిక వాడల భూములను అమ్మితే అందులో కూడా 20% డబ్బులు పారిశ్రామిక కార్మికులకు ఇవ్వాలని మాజీ మంత్రి మల్లారెడ్డి డిమాండ్ చేశారు.
- సీఎం రేవంత్ రెడ్డి జూబ్లిహిల్స్ ఎన్నికల ప్రచారంలో సినిమా టికెట్ ధరలు పెంచితే అందులో 20శాతం సినీ కార్మికులకు ఇవ్వాలని చట్టం తెస్తానని చెప్పాడన్నారు.

పారిశ్రామిక వాడల భూములను అమ్మితే అందులో కూడా 20% డబ్బులు పారిశ్రామిక కార్మికులకు ఇవ్వాలని మిగతా 2లో

## నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో అఖిల్ స్కూల్ విద్యార్థినికి కాంస్య పతకం

జోషితను అభినందించిన స్కూల్ చైర్మన్ ఇనకోటి గంగాధర్



**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ డిసెంబర్ 7):** అనపర్తిలో జరిగిన రాష్ట్ర స్థాయి నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో ప్రత్తిపాడు మండలం అఖిల్ టాలెంట్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న దొడ్డి జోషిత విశేష ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించారని అఖిల్ విద్యాసంస్థల చైర్మన్ ఇనకోటి గంగాధర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే ప్రస్తుత పరిస్థితుల్లో అమ్మాయిలు విద్యతో పాటు ఆత్మ రక్షణగా కరాటేను తప్పకుండా నేర్చుకోవాలన్నారు.ఈ సందర్భంగా దొడ్డి జోషితను అఖిల్ స్కూల్ కరెస్పాండెంట్ ఇనకోటి సునీత,ఇంచార్జి నాగశ్రీ,కరాటే మాస్టర్ బుజ్జితో పాటు పలువురు అభినందించారు.

## యూత్ హాస్టల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అడహాక్ యూనిట్ గిరిజనులకు చేయూత

స్పందన చేయూత ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ "ఈ పూరి బుచ్చిరాజు"







**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** నాగరిక ప్రపంచానికి దూరంగా కొండ కోనల్లో పేదరికంలో ఉన్న ఆదిమ వాసులకు చేయూతనివ్వాలని సంకల్పించడం జరిగిందని స్పందన చేయూత ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ ఈ పూరి బుచ్చిరాజు తెలిపారు. ఆదివారం అల్లూరి జిల్లా జీకే వీధి మండలం రంపుల గ్రామంలో ఉన్న పాఠశాలలో నర్సీపట్నం యూత్ హాస్టల్ అడ్ హాక్ కమిటీ సమన్వయంతో గిరిజనులకు వివిధ వస్తువులు అందించి చేయూతని ఇచ్చారు. ఈ సందర్భంగా స్పందన చేయూత ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ ఈ పూరి బుచ్చిరాజు నర్సీపట్నం యూత్ హాస్టల్ కన్వీనర్ పాలపర్తి సత్యానందం మాట్లాడుతూ విశాఖపట్నంలో ఉన్న స్పందన చేయూత ఫౌండేషన్ ద్వారా పేద ప్రజానీకానికి అనేక సేవా కార్యక్రమాలు చేయడం లో భాగంగానే రంపుల లో పిల్లి గొంది, కొక్కితపాడు దూకులూరు బంధ వీధి చాపరాతి పాలెం పెదలంక తీయమామిడి గ్రామాల నుండి తరలివచ్చిన150 మందిగిరిజనులకు 2లక్షల రూపాయల విలువైన వివిధ వస్తువులను అందజేయడం జరిగిందన్నారు. గిరిజనులకు వ్యవసాయానికి ఉపయోగపడే కత్తులు డబ్బులు చలి దుస్తులు మంకీ క్యాప్ లు గొడుగులు చీరలో ఇవ్వడం జరిగిందన్నారు. ఇంత పెద్ద కార్యక్రమం విజయవంతం అవ్వడానికి రోటరీ క్లబ్ వైజాగ్ స్మార్ట్ సిటీ హెల్పింగ్ హార్ట్స్ అనకాపల్లి అరుణోదయాటి ఫౌండేషన్ అభయం ఫౌండేషన్ లైన్స్ క్లబ్ స్టీల్ సిటీ మీనా హరి చారిటబుల్ ట్రస్టు తో పాటు అనేకమంది దాతలు సహకారంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేపట్టడం జరిగిందన్నారు. ముందుగా అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన లైన్స్ పూర్వపు జిల్లా యూత్ హాస్టల్ సభ్యులు డి రాఘవేంద్రరావు చేతుల మీదుగా ఫ్లాగ్ ఆఫ్ చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ముఖ్యంగా రంపుల గ్రామంలో అనేకమంది యువత స్వఛ్ఛందంగా తరలివచ్చి తమ సేవలను అందివ్వడం అభినందనీయమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నర్సీపట్నం వెంకటేశ్వర హాస్పిటల్ అధినేత నర్సీపట్నం యూత్ హాస్టల్ కు కన్వీనర్ లైన్స్ పూర్వపు జిల్లా గవర్నర్ లయన్ అధికారి గోపాలరావు ఫౌండర్ ఈ పూరి సీతారామరాజు ఆనంద్ కిషోర్ యోగేష్ కుమార్ గారి వేణు గవ్వ హరిక ృష? సత్య ప్రకాష్ పి. సత్యనారాయణ (బుజ్జి) పి వరహాలు బాబు, పందల శివ (నడింపాలెం) పాలపర్తి సత్యనారాయణ (విలేకరి)ఉపాధ్యాయులుపనసల రామక ృష? సర్పంచ్ పాంగి వంశీ వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్ పంచాయతీ అధ్యక్షులు విరోజు త్రిమూర్తులు పిఏసిఎస్ అధ్యక్షులు వసిపరి ప్రసాదు పిసా కమిటీ అధ్యక్షులు కొర్ర బాలయ్య కార్యదర్శి గెమ్మిలి దొరబాబు విరోజు కన్నతల్లి అంగన్వాడి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## చిలకలూరిపేట ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎన్నిక...!

ముఖ్య అతిథిగా ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ...

ఏచూరి శివ కు ఘనంగా ఆత్మీయ సన్మానం...








**చిలకలూరిపేట డిసెంబర్ 07 ( అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని స్థానిక పొట్టి శ్రీరాములు కాంప్లెక్స్ నందు గల కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ మెడికల్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఏపీయూడబ్ల్యూజే ,అనుబంధిత ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ ( ఏపీ.ఈ.ఎం.జే.ఏ)చిలకలూరిపేట నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కమిటీ ఎన్నికకు ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..**

నూతనంగా ఎన్నికైన కమిటీలో గౌరవ అధ్యక్షులుగా 10టివి శ్రీకాంత్, అధ్యక్షులుగా ఉప్పాల సుభాని (ఎన్. టివి)మరియు ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ సిద్ధిక్ (ఏ.బి.ఎన్)లను ఏచూరి శివ అభినందించారు. కమిటీ ఏర్పాటుకు సహకరించిన మిత్రులకు ధన్యవాదాలు ఈ కమిటీ ఏర్పాటుకు సహకరించిన సీనియర్ పాత్రికేయులు ఐ న్యూస్ ఆంజనేయులు ,రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, ఏపీడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్ కుమార్, సెక్రెటరీ షేక్ దరియావలిలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

నూతన కమిటీకి రాష్ట్ర అధ్యక్షుడి సూచనలు

నూతన కమిటీని ఉద్దేశించి ఏచూరి శివ మాట్లాడుతూ, ఇంకా సభ్యులు ఎవరైనా బయట ఉంటే వారిని కూడా కలుపుకొని ఒకటిగా ముందుకు వెళ్లాలని సూచించారు. తొందరపాటు నిర?యాలు తీసుకోకుండా, సీనియర్ల సలహాలు తీసుకోవాలని తెలిపారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే జిల్లా నాయకత్వానికి గానీ, రాష్ట్ర నాయకత్వానికి గానీ తెలియజేయాలని కోరారు. అలాగే, కమిటీ రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వం ఇచ్చే పిలుపులకు అనుకూలంగా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు.

ఏచూరి శివకు ఘన సన్మానం..

అనంతరం, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా ఎన్నికై తొలిసారి చిలకలూరిపేటకు వచ్చిన సందర్భంగా ఏచూరి శివను ప్రింట్ మీడియా సభ్యులు, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు కలిసి శాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

ఆత్మీయ విందులో పాల్గొన్న సభ్యులు..

సన్మానం అనంతరం సభ్యులందరూ కలిసి ఏర్పాటుచేసిన ఆత్మీయ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత చిలకలూరిపేటకి రావడం, ఆయన ఆధ్వర్యంలో ఈ కమిటీని వేయడం, ఆయన్ని ఘనంగా సన్మానించడం చాలా ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఎలక్ట్రానిక్ మీడియా మిగతా సభ్యులను కూడా కలుపుకొని ప్రయాణం చేసే విధంగా చేయాలని నూతన కమిటీకి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సాక్షి టివి రిపోర్టర్ షేక్ కరీముల్లా (ఎస్. కె.)బిగ్ టీవీ రిపోర్టర్ కళ్యాణ్, రాజ్ టీవీ రిపోర్టర్ గూడూరి సుబ్బు, భారత్ టూడే రిపోర్టర్ శివ,సిటీ 24 /7 రవి, మేఘ 9 టివి రిపోర్టర్ వీరు,ఎపియు డబ్ల్యూ జే పల్నాడు జిల్లా సభ్యులు ప్రసాద్,దీవి దాసు,కోచర్ల చందు, ఎన్.శ్రీకాంత్, మోజేష్ తదితరులు పాల్గొన్నారు

# గుబ్బలం పాలెం భూ కుంభకోణం నాలుగో సంవత్సరంలోకి

# బాధిత గిరిజనుల న్యాయమా? నిద్రలోనే వ్యవస్థా?

గిరిజనుల భూములపై కబ్జా నకిలీ పట్టాలతో కోట్ల రూపాయల దోపిడి నాలుగేళ్లైనా చార్జిషీట్ ఎందుకు లేదు అని బాధిత గిరిజనుల ఆవేదన రంపచోడవరంనియోజకవర్గం, డిసెంబర్ 07బీ(అఖండ భూమి న్యూస్)అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం ం చిన్న రమణయ్యపేట పంచాయతీ పరిధిలోని గుబ్బలం పాలెం గ్రామంలో చోటుచేసుకున్న భారీ భూ కుంభకోణం నేటికీ పరిష్కారం కాని గాయంగా మిగిలింది. సుమారు 32 ఎకరాల గిరిజన భూములను, పోలవరం ముంపు పరిధిలో ఉండటాన్ని ఆసరాగా చేసుకుని బినామీ పేర్లతో నకిలీ పట్టాలు స ృష్టించి, దాదాపు రూ.2 కోట్లు 24 లక్షలు విలువ చేసే భూమిని అక్రమంగా కాజేసిన ఘటనపై నాలుగు సంవత్సరాలు గడిచినా చట్టపరమైన చర్యలు ఇప్పటికీ ముందుకు సాగకపోవడం బాధితులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. గుబ్బలం పాలెంకు చెందిన ముళ్ల సీతమ్మ, పాయం రాఘవ దొర, ధర్మెట్ కాంతమ్మ లతోపాటు పలువురు గిరిజన కుటుంబాలు స్పష్టంగా ఆరోపిస్తూ, తమ విలువైన భూమిని దోపిడీ చేసిన వారికి ఇప్పటికీ శిక్ష పడకపోవడం న్యాయవ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**సూత్రధారులు బయటే బాధితులు న్యాయం కోసం పరితపన**

ఈ కుంభకోణానికి ప్రధాన కారకులుగా దండంగి గ్రామానికి చెందిన మాజీ ఆదర్శ రైతు కె. కిషోర్ సత్యనారాయణ, అలాగే దేవారం గ్రామానికి చెందిన మరో వ్యక్తి, అప్పటి సంబంధిత అధికారులు పేర్లు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. కేసులో భాగంగా కొంతమంది అధికారులు జైలుకూ వెళ్లినా%ో% అసలు




సూత్రధారులపై చట్టం కఠినంగా పని చేయలేదని బాధితుల ఆరోపణ. "మా గిరిజన కుటుంబాలు వీరి దందాల వల్ల రోడ్డున పడ్డాం. మా బాధను వినే నాయకుడెవరూ లేరు. ప్రజా ప్రతినిధులు కూడా తొంగిచూడలేదు" అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఇంకా చార్జిషీట్ ఎందుకు వేసలేదు?**

కేసు నమోదు చేసి మూడేళ్లు పూర్తై నాలుగో సంవత్సరం జరుగుతున్నా, పోలీసులు ఇప్పటికీ చార్జిషీట్ సమర్పించకపోవడం బాధితులను ఆశ్చర్యపరుస్తోంది. విచారణలో ఉందని చెప్పిన సమాధానమే ప్రతి సారి లభిస్తోందని వారు తెలిపారు. వారికి అత్యంత ఆగ్రహం కలిగిస్తున్న అంశం%ో% ఏ. ఎస్.పి కార్యాలయంలో పనిచేస్తున్న రైటర్ సాయి విషయమే. ఐదేళ్లుగా అదే పదవిలో కొనసాగుతూ, ముద్దాయిలతో అనుబంధం కలిగి లంచాలు తీసుకుంటున్నాడని బాధితులు తీవ్ర ఆరోపణలు చేశారు. దళారులకు తొత్తుగా వ్యవహరిస్తూ కేసు పురోగతిని ఉద్దేశపూర్వకంగా లాగేస్తున్నాడని వారు ఆరోపిస్తున్నారు. ఫోరెన్సిక్ నిర్ధారణ కూడా వచ్చేసింది%ో% అయినా చర్యలేదే? బినామీల పేర్లపై స ృష్టించిన నకిలీ పట్టాలు ఫోరెన్సిక్ ల్యాబ్ స్పష్టంగా ఫోర్జరీ అని నిర్ధారించినా, విచారణ మాత్రం అదే స్థాయిలో నిలిచిపోయిందని బాధితులు పేర్కొన్నారు. అప్పటి సబ్ కలెక్టర్ కల్పశ్రీ చేసిన విచారణలో కూడా సీసీ ఫుటేజ్, ఆధారాలు, బినామీ లబ్ధిదారుల వివరాలు అన్నీ రికార్డు చేయబడినా%ో% చివరికి చట్టం ముందుకు కదలకపోవడం ఆశ్చర్యంగా మారింది.

**"ప్రస్తుత కూటమి ప్రభుత్వం మాకు న్యాయం చేయాలి"**

"మా భూములు, మా భవిష్యత్తు, మా జీవితం ం అన్నీ కోల్పోయాం. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని చార్జిషీట్ వేయించి, మమ్మల్ని రక్షించాలి" అని బాధిత గిరిజన కుటుంబాలు ఆవేదనతో డిమాండ్ చేశాయి.

# పేదల ఆరోగ్యమే కూటమిప్రభుత్వ తొలి ప్రాధాన్యత : ప్రత్తిపాటి

ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించడాన్ని ప్రత్తిపాటి ఫౌండేషన్ వరంగా భావిస్తోంది

వినికిడి సమస్యల రహిత నియోజకవర్గమే లక్ష్యంగా చెవిటి, మూగవారికి ఉచిత వైద్య శిబిరం

వైద్య పరీక్షలతో పాటు.. రూ.20వేల లోపు విలువైన వినికిడి పరికరాలు ఉచితంగా అందజేత

ప్రత్తిపాటి ఫౌండేషన్, దీన్ దయాళ్ శ్రవణ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన 39వ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.








**చిలకలూరిపేట డిసెంబర్ 07 ( అఖండ భూమి న్యూస్):** పేదల ఆరోగ్యరక్షణకోసం అందించే ఉచిత వైద్యసేవలే తమకు, తమ ప్రభుత్వానికి ఎక్కువ సంత ృప్తి నిస్తాయని, ప్రజారోగ్య రక్షణే ప్రభుత్వ తొలి ప్రాధాన్యతని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుమేరకు పీ-4 కార్యక్రమంలో భాగంగా స్వఛ్ఛంద సంస్థలు. ప్రముఖ వైద్యుల సహాయ సహకారాలతో పేద, మధ్య, దిగువ తరగతి వర్గాలకు నాణ్యమైన వైద్యసేవల్ని ఉచితంగా అందించడాన్ని ప్రత్తిపాటి ఫౌండేషన్ తమకు దక్కిన వరంగా భావిస్తోందన్నారు. కూటమిప్రభుత్వం త్వరలోనే సంజీవని పేరిట రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేలా వినూత్న ఆరోగ్యపథకం ప్రారంభించనుందన్నారు. రూ.20 లక్షల విలువైన వైద్యసేవల్ని ఉచితంగా పొందే అవకాశం కల్పిస్తోందన్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ శ్రవణ్ సంస్థ సహకారంతో స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన 39 వ వైద్య శిబిరాన్ని ప్రత్తిపాటి ఆదివారం ప్రారంభించారు. చెవిటి, మూగ సమస్యలతో బాధపడేవారికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన పరికరా లను కూడా ఉచితంగా అందించే సువరా?వకాశాన్ని వినికిడి సమస్యలతో బాధపడేవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**త్వరలోనే క్యాన్సర్ వ్యాక్సినేషన్ శిబిరం ..**

వినికిడి రహిత చిలకలూరిపేట నియోజకవర్గమే లక్ష్యంగా ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేడు నిర్వహించిన వైద్య శిబిరంలో 3000 మంది రిజిస్టర్ చేయించుకున్నారని, ఇప్పటివరకు రాష్ట్రంలో నిర్వహించిన శిబిరాల్లో ఎక్కడాలేని విధంగా అధికసంఖ్యలో వినికిడి సమస్యలతో బాధపడేవారు కార్యక్రమానికి వచ్చారన్నారు. శిబిరానికి వచ్చినవారికి రూ.1000 నుంచి రూ.20,000 విలువగల వినికిడి యంత్రాల్ని ఉచితంగానే అందచేస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యంగా చిన్నారులకు రూ.20వేల కంటే ఎక్కువ విలువైన పరికరాలు అవసరమైతే. సీఎం.ఆర్.ఎఫ్ ద్వారా అందించే వెసులుబాటు కల్పించామన్నారు. ఈ నెలలోనే త్వరలో క్యాన్సర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టనున్నట్టు చెప్పిన ప్రత్తిపాటి.. రూ.5,200 విలువైన వ్యాక్సిన్ ను క్యాన్సర్ బాధితులకు అందచేస్తామన్నారు. ఈ క్యాన్సర్ వ్యాక్సినేషన్ శిబిరాన్ని ప్రత్తిపాటి ఫౌండేషన్, ఇన్నర్ వేర్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించనున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు.

**12 కోట్లకు పైగా సీఎం.ఆర్.ఎఫ్ సాయం అందించాం..**

ఎన్టీఆర్ వైద్య సేవ కింద అందించే వైద్యసేవలు కాకుండానే ఈ 17 నెలల్లో నియోజకవర్గ వ్యాప్తంగా రూ.12 కోట్లకు పైగా సీఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) సాయం లబ్ధిదారులకు అందించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఇకపై ప్రతినెలా నియోజకవర్గంలో ఎక్కడో ఒకచోట ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామని, అలానే ప్రతి 2 నెలలకోసారి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నివారణ వైద్య సేవల నిమిత్తం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా,

**జనసేన ఇంచార్జి తోట రాజారమేష్..**

పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, నిర్వాహకులు రామాంజనేయులు, కంచర్ల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, షేక్ మస్తాన్ వలి, ముల్లా కరీముల్లా, కొత్త కోటేశ్వరరావు , మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలు.. వర్గ, ప్రాంతీయాభిమానాలకు అతీతుడు శ్రీ పొట్టి శ్రీరాములు: ప్రత్తిపాటి




58 అడుగుల అమరజీవి కాంస్య విగ్రహ ఏర్పాటులో అందరి భాగస్వామ్యం ఉండటం హర్షనీయం

యువనేత రాకేశ్.. రోశయ్య స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నా

శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటు చర్చావేదికలో మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట డిసెంబర్ 07 ( అఖండ భూమి న్యూస్):** కులమతాలు...వర్గాలు..ప్రాంతీయాభిమానానికి అతీతమైన మహోన్నతుడు స్వర్గీయ శ్రీ పొట్టి శ్రీరాములని, ఆయన తెలుగుజాతికోసం చేసిన త్యాగాన్ని, సేవల్ని తెలుగుప్రజలు చిరకాలం గుర్తుంచుకో వాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు.పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో రాజధానిలో ఏర్పాటుచేయనున్న శ్రీ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఏర్పాటుపై శ్రీ పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్



ఆదివారం నిర్వహించిన చర్చావేదికకు ప్రత్తిపాటి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా తొలుత రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండీ రాకేశ్, ఆర్యవైశ్య ప్రముఖులు, కూటమి నాయకులతో కలిసి ప్రత్తిపాటి అమరజీవి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రత్తిపాటి చిత్రపటానికి ఆర్యవైశ్యులు పాలాభిషేకం చేశారు.

**58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ....**

ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి, మనకంటూ ఒక గుర్తింపును ఇచ్చిన మహానుభావుడు, త్యాగధనుడు శ్రీ పొట్టి శ్రీరాములు 58 అడుగుల కాంస్య విగ్రహంతో పాటు, రాజధాని అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు స్మ ృతివనం, మ్యూజియం, లైబ్రరీ ఏర్పాటు చేయడం ప్రజలందరికీ గర్వకారణమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగుజాతి ఉనికి ఉన్నంత కాలం నిలిచి ఉంటుందన్నారు. విగ్రహ ఏర్పాటులో రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల్ని భాగస్వాముల్ని చేయాలనే మంచి ఆలోచనతోనే ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండీ రాకేశ్ మంచి కార్యక్రమం చేపట్టారని ప్రత్తిపాటి ప్రశంసించారు. విగ్రహ ఏర్పాటుకు భూమిచ్చిన ప్రభుత్వం, నిధులివ్వడం సమస్యకాదని, కానీ మనజాతి గర్వించే మహానాయకుడి ప్రతిమలో అందరి భాగస్వామ్యం.. సహకారం ఉండటం ఆమోదనీయం.. హర్షనీయమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉన్నంత కాలం వారి ఎదుగుదలను ఎవరూ అడ్డుకోలేరన్నారు.

**రాకేశ్ కూడా రోశయ్య స్థాయికి ఎదగాలి..**

రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్, యువనాయకుడు దూండీ రాకేశ్ వ్యక్తిత్వంలో, పనితనంలో తనకు తానే సాటి అని, ప్రత్యేక గుర్తింపుతో ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేశ్ మన్ననలు పొంది, వారికి ప్రీతిపాత్రమైన వ్యక్తిగా నిలిచాడని ప్రత్తిపాటి కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి వర్యులు కొణిజేటి రోశయ్య తనను ఎంతగానో అభిమానించేవారన్న ప్రత్తిపాటి..పార్టీలకు అతీతంగా ప్రజలకోసం ఆయన స్పందించే తీరు ఎప్పటికీ మరువలేనిదన్నారు. తానెప్పుడు వెళ్లి కలిసినా.. పుల్లారావు అడిగే ప్రతి పని చేయమని అధికారులకు చెప్పేవారని ఈ సందర్భంగా ప్రత్తిపాటి గతానుభవాల్ని గుర్తుచేసుకున్నారు. ఆయన స్థాయికి దూండీ రాకేశ్ ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని, అది కష్టమైనా రాకేశ్ సాధిస్తాడనే నమ్మకం తనకుందని ప్రత్తిపాటి చెప్పారు. రాకేశ్.. తాను లోకేశ్ తో కలిసి యువగళం పాదయాత్రలో సుదీర్ఘకాలం పాల్గొన్నామని, నేడు రాజధానిలో శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటులో రాకేశ్ పాత్ర ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు అత్తులూరి సుబ్బు, ఐనవోలు సాంబశివరావు, కొత్త కోటేశ్వరరావు , రాచమల్లు సూర్యారావు, కనమర్లపూడి రమేష్, అమరా మణి కుమార్, గుర్రం సాంబశివరావు , చెవూరి క ృష?మూర్తి, మమ్మీ డాడీ శ్రీను, రాచుమల్లు బద్రి, కొత్తూరి ప్రదీప్, గుప్తా, మద్ది అప్పారావు, కొలిశెట్టి రంగా, అమరా రమాదేవి, కొత్త కుమారి, కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, కూనల ప్రమీల, కాకరపర్తి రజనీ, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

సోమవారం 08-12-2025

# 104 సిబ్బందికి రావాల్సిన బకాయిలు చెల్లించండి మహా ప్రభో....

**చింతూరు డివిజన్ రిపోర్టర్ యర్రం కాశి డిసెంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్లో 104 సిబ్బంది జిల్లాలో పనిచేస్తున్న అందరూ ఉద్యోగస్తులు చింతూరులో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తు ప్రజా సంజీవని గా పేరుతెచుకున్న 104 వాహనాల్లో పని చేస్తున్న సిబ్బంది మాత్రం సమస్యలు వలలో చిక్కుకొని వున్నారు.చాలి చాలని వేతనాలు తో ఉద్యోగాలు చేస్తున్నారని. అరబిందో సంస్థ నుండి రావాల్సిన బకాయిలు అనగా గ్రాట్యువిటీ ఎర్న్ లీవ్ లు డబ్బుల విషయం లో అన్యాయం జరిగిందని కావున ప్రభుత్వం వెంటనే స్పందించి అరబిందొ నుండి రావాల్సిన బకాయిలు ఇప్పించాలని. ప్రస్తుత యాజమాన్యం కూడా ఇప్పటివరకు నియామక పత్రాలు కానీ పే స్లీప్స్ కూడా ఇప్పటి వరకు ఉద్యోగులకు అందచేయలేదని.. ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ అధికారులు యాజమాన్యం యూనియన్ ప్రతినిధులు తో మీటింగ్ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు.ముఖ్య డిమాండ్స్

1.అరబిందో నుండి 104 ఉద్యోగుల కు రావాల్సిన బకాయలు పూర్తి స్థాయిలో ప్రభుత్వం ఇప్పించాలి.

2.ఉద్యోగులు అందరికి నియామక పత్రాలు ఇప్పించాలి.

3.జీత బత్యాలు తెలిపే పే స్లిప్స్ ఇప్పించాలి.



4.ఎటువంటి అనుభవం లేని డేటా ఎంట్రీ ఆపరేటర్ కి మందుల నిర్వహణ బాధ్యతలు తొలగించాలి.

5.జీతాలు లో వత్యాసం సవరించి ఇప్పటివరకు కోత విధించిన డబ్బులు అరియర్ రూపం లో ఇప్పించాలి.

6.రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి ఇచ్చిన శోకాజ్ నోటీసు మీద పునరాలోచన చేసి విచారణ చెయ్యాలి.

7.ప్రస్తుత మార్కెట్టు అనుగుణంగా డేటా ఎంట్రీ ఆపరేటర్ కి జీతాలు 18500 పెంచాలి. అదేవిదంగా 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి అయిన డ్రైవర్ లకు ఆటోమెటిక్ గా స్లాబ్ అమలు.



8.ప్రతి డివిజన్ కి ఒక బఫర్ సిబ్బంది ని నియమించాలి.

9.కార్మిక చట్ట ప్రకారం క్యాజువల్ లీవ్ లు ఇవ్వాలి..

అని సమావేశంలో ప్రభుత్వాన్ని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పడాల సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు కోట్ల పవన్ కుమార్, బైపి రెడ్డి రామ్మూర్తి నాయుడు, (ట్రెజరీ వరప్రసాద్,నజీర్,) గుయ్యం నవీన్ కుమార్, %వీ% శ్రీనివాస్, పైలట్ శ్రీనివాస్ మరియు తోటి సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# నియోజక వర్గ అభివృద్ధికి ఆనకట్ట తె దే పా ఇంచార్జి



డాక్టర్ మన్నె రవీంద్ర,అంబాటి.వీరారెడ్డి.

**ఎర్రగొండపాలెం డిసెంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం నియోజకవర్గ అభివ ృద్ధి ని గాలికి వొదిలేసి సంపాధనే ధ్యేయంగా కార్యకలాపాలు సాగిస్తున్న వ్యక్తి నియోజక వర్గ ఇంచార్జి అని డా రవీంద్ర అన్నారు. ఆదివారం నాడు పాత్రికేయుల సమావేశం లో డాక్టర్ రవీంద్ర మాట్లాడుతూ భారతదేశంలోనే గొప్ప సీఎం చంద్రబాబు మనం అందరం తెలుగుదేశం పార్టీలో పనిచేయడం మన అద ృష్టం అన్నారు.నేను పార్టీకి చాలా కష్టపడి పని చేశానని, ఎర్రగొండపాలెం నియోజకవర్గం నాయకుడు బయట నుంచి వచ్చే వాళ్ళు కాకుండా స్థానికంగా ఉండే నాయకులు ఉంటేనే కార్యకర్తల, ప్రజలు బాగుపడతారన్నారు. బయట నుంచి వచ్చినవాళ్ళందరూ రెండు మూడు సంవత్సరాలు డబ్బులు సంపాదించుకొని పోతున్నారు. ప్రచారం టైం లో ఎరిక్షన్ బాబుకు 5 లక్షలు సొంత డబ్బులు కూడా ఇచ్చాను అన్నారు. ఇంటింటి తిరిగి ప్రచారం చేశాను. 35000 ఉండే మెజారిటీ ఐదువేలకు తెచ్చానన్నారు. అంబటి. వీరారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు, లోకేష్ అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు పై ప్రజలకు కార్యకర్తలకు వివరించడం లేదు పట్టించుకోవడం లేదన్నారు. పార్టీని బ్రస్టు పట్టిస్తూ అక్రమ ఇసుక కుంభకోణం, మద్యం, ఎండిఓ ఆఫీసులలో, రేషన్ బియ్యం మాఫియాలో అన్నిటిలలో వాటాలు పుచ్చుకుంటూ ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. అంతేకాకుండా పేదలు కరువు పని చేసే వాళ్ల దగ్గర నుండి 200 నుంచి 300 తీసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ జిల్లాలో యర్రగొండపాలెంలో ఉన్నంత అవినీతి ఎక్కడ లేదన్నారు. తొందరలో ప్రజల సమస్యల అధిష్టానానికి చంద్రబాబు నాయుడు దగ్గరికి కార్యకర్తలతో పెద్ద ఎత్తున సభకు బయలుదేరుతున్నమన్నారు. ఎరిక్షన్ బాబు ఫస్ట్ మీటింగ్లో త్రిపురాంతకం అమ్మవారి సాక్షిగా ఎర్రగొండపాలెం నియోజకవర్గాన్ని అభివ ృద్ధి చేయడానికి వస్తున్న అని డాక్టర్ మన్నే రవీంద్ర ముందు బాలరాజు ముందు ఎలాంటి తప్పును చెయ్యను అన్నారు. నియోజకవర్గంలో అందరి తీర్మానాలపై మండల అధ్యక్షులు పదవులు జరగాలి కానీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు గాని, లోకేష్ గానీ ఎవరికి ఎటువంటి విషయాలు తెలియకుండా తీర్మానం చేశారు. నియోజవర్గంలో ఇసుక మాఫియా టన్నుకు 300 రూపాయలు వసూలు చేస్తూ, టన్ను 1500 లెక్క బోర్డులు నిర్వహించి దుర్మార్గానికి పాల్పడుతున్నారు. వాళ్లు ఎక్కడో ఖమ్మం గిద్దలూరు వాళ్ల లారీలు బండ్లు ఆపేసి వాడి దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. కన్నతల్లి లాంటి పార్టీని నష్టం చేసి మోసం చేసిన దాత ఎరిక్షన్ బాబు ఈయన నియోజకవర్గంలో ఎక్కడలేని విధంగా తెలుగుదేశం పార్టీ గ్రూపులు తయారు చేసి గొడవలు స ృష్టిస్తున్నారు అన్నారు.

# పండగ వాతావరణంల మారిన ఎరిక్షన్ బాబు జన్మదిన వేడుకలు

**పుల్లల చెరువు డిసెంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** ప్రజల కోసం నిరంతరం క ృషి చేస్తూ, ప్రజలకు సేవ చేయాలని భావించి రాజనీతిలో ముందుండే బడుగు, బలహీన వర్గాల నాయకుడు యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకి ఆదివారం యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకలో పాల్గొని గూడూరి ఎరిక్షన్ బాబుకి హ ృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన.పుల్లల చెరువు మండల టిడిపి నాయకులు అధ్యక్షులు పోట్ల గోవిందు ఈ సందర్భంగా అధ్యక్షులు పోట్ల గోవిందు మాట్లాడుతూ నిరుపేదల పాలిట దేవుడులా నిలిచిన మన గూడూరి ఎరిక్షన్ బాబుకి ప్రజలు ఎంతో ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారని తెలియజేశారు. అలాగే యర్రగొండపాలెం నియోజకవర్గంలో అభివ ృద్ధి చెందడానికి గూడూరు ఎరిక్షన్ బాబు కారణమని అభివ ృద్ధి ఎక్కడుంటే అక్కడ ఎరిక్షన్ బాబు ఉన్నట్టు అని పేద ప్రజల కోసమే పుట్టిన దేవుడు అని కాబోయే ఎలక్షన్స్ లో నైనా యర్రగొండపాలెం నియోజకవర్గం అభివ ృద్ధి చెందడానికి కారణమైన గూడూరు ఎరిక్షన్ బాబు ని గెలిపించుకునే బాధ్యత మనందరిది అని పేర్కొన్నారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని హ ృదయపూర్వకంగా ప్రజల తరఫునుంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శనగ నారాయణ రెడ్డి , బోగోలు సుబ్బారెడ్డి , పుల్లలచెరువు మాజీ అధ్యక్షులు పయ్యాల ప్రసాదరావు , యర్రగొండపాలెం మార్కెట్ యాడ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, రెంటపల్లి సుబ్బారెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఉప్పల హనుమంతరావు , మండల ఐటీడీపీ నాయకులు షేక్ హుస్సేన్ , పుల్లలచెరువు నీటి సంఘం మాజీ అధ్యక్షుడు తిప్పనబోయిన వెంకటేశ్వర్లు , పుల్లలచెరువు గ్రామ టిడిపి మాజీ అధ్యక్షుడు కుడుముల లాలయ్య , మండల రైతు సంఘం నాయకులు ముడిమెలపు వెంకటేశ్వర్ రెడ్డి ,సంగారబోయిన చంద్రయ్య ,పుల్లలచెరువు గ్రామ మాజీ వైస్ సర్పంచ్ చిరదల రవి , మరియు టీడీపీ నాయకులు పుల్లల చెరువు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గజ్వల్లి భాస్కర్ రావు ,ముద్ద దాసయ్య,కాయకోకుల వీరాంజి, బడిపాటి టైటాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# నర్సాపురం నల్లరాయి క్వారీ అక్రమాలపై ఆగ్రహం ం



పాడేరు కలెక్టరేట్ వద్ద ఆదివాసి సంక్షేమ పరిషత్ శాంతియుత నిరసన

నర్సాపురం మెటల్ క్వారీ బాధితులకు న్యాయం కోరుతూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ బ ృందం 'చలో కలెక్టరేట్' కార్యక్రమం

**రంపచోడవరం, డిసెంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో నర్సాపురం ప్రాంతంలోని నల్ల రాయి (మెటల్) క్వారీ కారణంగా తీవ్ర నష్టాలకు గురవుతున్న ఆదివాసి కుటుంబాలకు న్యాయం చేయాలని, వారి తరఫున నిలబడి మాట్లాడిన నాయకులపై జరిగిన దాడులను ఖండిస్తూ ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో పాడేరు కలెక్టరేట్ ముందు సోమవారం శాంతియుత నిరసన నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు కాకి మధు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర బ ృందం ఆదివారం నాటికే పాడేరు తరలిపోయింది.

క్వారీకి అధికారుల మద్దతు ం బాధితులపై దాడులు: ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆరోపణలు

నరసాపురం నల్లరాయి క్వారీ పూర్తిగా "నల్ల రాజ్యం" ముసుగులో నడుస్తోందని, అనుమతులు ఉన్నాయని చెప్పుకుంటూ మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ స్థానిక మైనింగ్ మాఫియాలతో చేతులు కలిపి బాధిత ఆదివాసులపై కక్షపూరిత చర్యలు తీసుకుంటున్నారని నాయకులు తీవ్రంగా విమర్శించారు. భూముల నష్టం, గ ృహాల పగుళ్లు, నీటిమార్గాల దెబ్బతినడం వంటి అనేక సమస్యలపై న్యాయం కోరిన బాధితులపైనే అక్రమంగా దాడులు చేయడం, ఫిర్యాదు చేసిన ఒక కుటుంబాన్ని గ్రామం నుండి వెలివేయడం తీవ్ర అన్యాయం అని పేర్కొన్నారు. ఈ దాడుల్లో పోలీస్ శాఖ కూడా దళారుల తరఫున నిలబడి, కొత్త కేసులు బనాయించి సమస్యను తప్పుదోవ పట్టిస్తోంది అని ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తప్పుడు నివేదికలు ం కలెక్టర్కు తప్పుదారి చూపుతున్నారని ఆరోపణలు జిల్లా అధికారులు వాస్తవాలను దాచిపెట్టి కలెక్టర్కు తప్పుడు నివేదికలు అందజేస్తూ, "సమస్యేమీ లేదు" అనే దిశగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బాధితుల కన్నీళ్లపై ఎవ్వరు స్పందించకపోవడం దురద ృష్టకరం అని వ్యాఖ్యానించారు. సోమవారం పెద్ద ఎత్తున నిరసన ం బాధిత ఆదివాసీలందరూ తరలిరావాలని పిలుపు అక్రమాలపై నిలదీయడమే లక్ష్యంగా సోమవారం పాడేరు కలెక్టరేట్ వద్ద శాంతియుత నిరసన నిర్వహిస్తామని, దీనికి మద్దతుగా ఆదివాసీ కుటుంబాలన్నీ తరలి రావాలని నాయకులు పిలుపునిచ్చారు.అల్లూరి జిల్లాలో, ముఖ్యంగా రంపచోడవరం నియోజకవర్గంలో విచ్చలవిడిగా సాగుతున్న మైనింగ్ కార్యకలాపాలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను, జిల్లా అధ్యక్షుడు తీగల బాబురావు, మోడిద నూకరాజు, చోడి ఏడుకొండలరావు, ప్రదీప్ కుమార్ దొర, ప్రసాద్, పురుషోత్తం, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పంచ పరివర్తనతోనే హిందూ సమాజ బలోపేతం

గోకవరం హిందూ సమ్మేళనంలో ఆర్ఎస్ఎస్ బౌద్ధిక్ ప్రముఖ్ కొత్త రామక ృష?

హిందూ సమాజ శక్తి సమగ్రతలోనే ఉందని%ో% ఐదు పరివర్తనల ద్వారా సమాజ నిర్మాణం సాధ్యమని సందేశం

గోకవరం, డడిసెంబర్ 07 (అఖండ భూమి న్యూస్): తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలో గ్రామదేవత మాత ృశ్రీ గుబ్బాలమ్మ ఆలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన హిందూ సమ్మేళనం ఆధ్యాత్మిక సందేశాలతో, సాంస్క ృతిక కార్యక్రమాలతో విశేషంగా కొనసాగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పల్నాడు జిల్లాలోని నరసరావుపేటకు చెందిన ఆర్ఎస్ఎస్ ప్రాంత బౌద్ధిక్ ప్రముఖ్ కొత్త రామక ృష? మాట్లాడుతూ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలంలో హిందూ సమ్మేళనాలు జరుగుతున్నాయని తెలిపారు.

హిందూ సమాజం మరింత బలోపేతం కావాలంటే 'పంచ పరివర్తన' అత్యవసరమని రామక ృష? భావించారు. వీటిలో ం

1. సామాజిక సమరసత
2. కుటుంబ ప్రబోధన
3. పౌర కర్తవ్య నిబద్ధత
4. పర్యావరణ పరిరక్షణ



5. స్వదేశీ వినియోగం

ఈ ఐదు అంశాలు సమాజాన్ని సుస్థిరంగా, శక్తివంతంగా నిలబెడతాయని ఆయన వెల్లడించారు.

సమాజంలోని ప్రతి వర్గాన్నీ అక్కున చేర్చుకోవాలి ప్రతి వ ృత్తి, ప్రతి వర్గం తమకంటూ ప్రత్యేకతలు ఉన్నప్పటికీ, అందరినీ ఒకటి చేసినప్పుడు మాత్రమే హిందూ సమాజం బలపడుతుందని ఆయన అన్నారు. కుటుంబాల్లో అనుబంధాలు బలపడాలని, బాధ్యతగల పౌరులుగా చట్టాలను గౌరవించే చైతన్యం పెరగాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని మానుకుని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, స్వదేశీ వస్తువుల వినియోగం ద్వారా దేశ ఆర్థికవ్యవస్థను బలపరచాలని పిలుపునిచ్చారు.

దేవాలయాల రక్షణ హిందూ యువత బాధ్యత

హిందువులు ఎప్పుడూ హిందువులుగానే జీవిస్తూ, దేవాలయాలు గాని, హిందూ సమాజం గాని అన్యాయం ఎదుర్కొంటే దానికి ధైర్యంగా, న్యాయపూర్వకంగా ప్రతిఘటించే శక్తిని పెంపొందించుకోవాలని రామక ృష? స్పష్టం చేశారు.

సాంస్క ృతిక కార్యక్రమాలకు విశేష స్పందన

సమ్మేళనానికి ముందు కోలాట భజన బ ృందాలు, వీరభద్రుని న ృత్య కళారూపాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కుండలు తయారు చేసే కుమ్మరి వర్గం, పారిశుద్ధ్య కార్మికులు, చిన్నారుల బ ృందాలను నిర్వాహకులు సత్కరించారు.

వేదికను అలంకరించిన ప్రముఖులు

ఈ కార్యక్రమంలో దేశా బత్తుల సత్యనారాయణ, కంచర్ల సూర్యప్రకాశరావు, దాసరి తమ్మన్న దొర, సుంకర వెంకటరమణ, పులపర్తి బుజ్జి, బత్తుల సూరిబాబు, మాజీ ఎమ్మెల్యే కోసూరి వీర వెంకట సత్యనారాయణ రెడ్డి, ఏపీఆర్ చౌదరి, ఇనకోటి బాపన్న దొర, కోనా వెంకట సురేష్, రాచకొండ ప్రసాద్, సూరి ప్రసాద్, ఉంగరాల ఆది విషు?, మామిడి అయ్యప్ప, గన్ రెడ్డి నాని, బొమ్మిరెడ్డి శ్రీను, చోడిశెట్టి గోపీనాథ్ గుప్తా, ముమ్మిడివరపు నారాయణ, ఎలుగుబంటి అబ్బులు, పైలా శ్రీనివాసరావు, అడప సతీష్, ఏగి సాంబశివ, దాసరి త్రినాథ్, సుంకర భవాని తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కులు, అటవీ సంపదను పరిరక్షించుకోవాలి!!

ఏఐవైఎఫ్ రాష్ట్రసమితి సభ్యులు జి రాధాక ృష?



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** మానవ హక్కులను అటవి సంపదను పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు జి రాధాక ృష? పిలుపునిచ్చారు అల్లూరి జిల్లా జీకే వీధి మండలం దామనపల్లి ప్రాథమిక పాఠశాల లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు జి రాధాక ృష? విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డిసెంబర్ 6 1956 మరణించి నేటికి 69 సంవత్సరాల గడుస్తున్న ఆయన విగ్రహాలు పై భారత రాజ్యాంగ చట్టాలు పైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లు, అన్నీ వర్గాల పేద ప్రజలు అని చూడకుండా చట్టాలను చుట్టాలుగా మార్చుకొని లక్షల కోట్ల ఆస్తి అంతస్తు డబ్బు ఉందని అహంకారంతో న్యాయవ్యవస్థను కొనుగోలు చేస్తూ దాడులు అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయి సాటి మనిషిని మనిషిగా చూడని అంటరానితనం ప్రాంతాలు చాలా ఏరియాలో మనం సోషల్ మీడియాలో చూస్తూ ఉంటాము.. దేశ అక్షరాస్యత పెరుగుతున్న నేపథ్యంలో చదువుకుంటున్న విద్యార్థులు మొదలుకొని మేధావులను కులం మతం ప్రాంతం అన్ని రంగాలలోని రాజకీయ రంగులు పులిమి స్వేఛ్ఛ సమానత్వం లేకుండా అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు ప్రభుత్వ విద్యా వైద్యం ప్రభుత్వ పరిశ్రమలు ద్వారా విద్యార్థి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ప్రైవేటీకరణతో లక్షల కోట్లుగా వ్యాపారం చేస్తూ దేశ సంపదను సర్వనాశనం చేయడం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఓటర్లను మద్యం డబ్బులు ద్వారా మభ్యపెడుతున్నారు విద్యార్థి యువజన మేధావులు ప్రజానీకం ఆలోచన చేసి మన దేశ రాష్ట్ర స్వేఛ్ఛ సమానత్వం మనమే కాపాడుకోవాలని అన్నారు

## ఘనంగా జయ నర్సింగ్ హెూమ్ అధినేత డాక్టర్ బచ్చు రమేష్ పుట్టినరోజు వేడుకలు

జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట జయ నర్సింగ్ హెూమ్ అధినేత డాక్టర్ బచ్చు రమేష్ జన్మదిన వేడుకలు ఆయన సన్నిహితులు వెలిశెట్టి బుజ్జి, సీరపు బాలు రెడ్డి, బోండా రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయనను ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా జగ్గంపేట పరిసర ప్రాంతాల ప్రజలకు తక్కువ ఖర్చుకు వైద్య సేవలు అందిస్తూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషంట్లను జాయిన్ చేసుకుని అత్యవసర చికిత్స అందిస్తూ ఆయుష్ పోస్తున్న పేదోడి డాక్టర్ రమేష్ గారికి పుట్టినరోజు వేడుకలు నిర్వహించామని ఆయన మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలిశెట్టి బుజ్జి, సీరపు బాలు రెడ్డి, బోండా రాజేష్,అంగజాల శ్రీను, సుంకర సతీష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి హక్కుల పరిరక్షణతోనే విద్యాభివృద్ధి సాధ్యం ం ఏటీఏ మహాసభల్లో పిలుపు



**రంపచోడవరంనియోజకవర్గం, డిసెంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివారం పాడేరు లో నిర్వహించిన ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ (ఏటీఏ) రాష్ట్ర మహాసభల్లో ఆదివాసి సంక్షేమ పరిషత్ తెలుగు రాష్ట్రాల చీఫ్ అడ్వైజర్ కోర్స వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్షుడు కాకి మధు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ం "ఉపాధ్యాయ వ ృత్తి అత్యంత గౌరవనీయమైనది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఆదివాసి ఉపాధ్యాయులు విద్యాభివ ృద్ధికి తోడ్పడటమే కాకుండా, రాజ్యాంగం ద్వారా ఆదివాసులకు కల్పించిన హక్కుల అమలుకు పోరాడుతూ అండగా నిలుస్తున్నారు" అని ప్రశంసించారు. స్వాతంత్ర్యం వచ్చిన 79 సంవత్సరాలు గడిచినా పాలకుల నిర్లక్ష్యం వల్ల ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య అభివ ృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ నియామకాల్లో ఆదివాసులకు ఉపాధి అవకాశాలు కల్పించే జీవో నెంబర్ 3 రద్దు కావడం, ఏజెన్సీ యువత భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యేక ఉద్యోగ నియామక చట్టం తీసుకొచ్చి ఆదివాసుల ఆర్థిక, సామాజిక అభివ ృద్ధికి మార్గం సుగమం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. "రాజ్యాంగం ఇచ్చిన హక్కులు పటిష్టంగా అమలు అయితేనే ఆదివాసి సమాజం అభివ ృద్ధి చెందుతుంది. ఉపాధి అవకాశాలు లేకుండా యువత దారితప్పే ప్రమాదం ఉంది. అందువల్ల ప్రభుత్వాలు ఆదివాసుల సంక్షేమంపై ద ృష్టి పెట్టాలి" అని వారు స్పష్టం చేశారు. మహాసభల్లో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు ం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను, రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబయోగి వంతల నాగేశ్వరరావు, ఏఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల సూర్యనారాయణ, చండా లోహిదాసులు, పీఠ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలని డిసెంబర్ 10వ తేదీన ఆస్పరిలో జరుగు రోడ్డు దిగ్బంధన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

దేవనకొండ ఏపీ రైతుసంఘం నేత వై.కండప్ప పిలుపు...



**దేవనకొండ డిసెంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిసెంబర్ 10వ తేదీన ఆస్పరి చౌరస్తానందు జరుగు రోడ్డు దిగ్బంధన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీ రైతుసంఘం మండల గౌరవాధ్యక్షులు వై.కండప్ప తెలిపారు. ఆదివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ... రైతు పండించిన పత్తి పంటను కింటాలుకు 12,000 వేల రూపాయలు ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సీసీఐ వారు పత్తి పంట కొనుగోలులో పెట్టిన షరతులు రద్దు చేయాలని అన్నారు.అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.ఈ సంవత్సరం రైతులు వేసిన ప్రధాన పంటలు పత్తి, ఉల్లి, టమోటా, వేరుశనగ, ఆముదము, జొన్న, సజ్జ పంటలు సాగు చేశారని, అధిక వర్షాలు, తుఫాన్లు కారణంగా తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు.ఉల్లి, టమోటా పంటలను కొనుగోలు చేసేవారు లేరని పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాలేదని రైతు తీవ్ర అప్పుల్లో కూరుకు పోయారని అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో డిసెంబర్ 10వ తేదీన ఆస్పరి చౌరస్తా కూడలి నందు రోడ్డు దిగ్బంధనం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కే. రామక ృష? గారు పాల్గొంటారని కావున రైతు సోదరులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## సొంత నిధులతో చెట్లను తొలగించిన సర్పంచ్ సత్తిరెడ్డి



**పుల్లల చెరువు డిసెంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం చాపలమడుగు పంచాయతీ చెన్నంపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో ఒక బాలికను కోతులువెంటపడడం వలన ఆ బాలిక ప్రమాదవశాత్తు చెరువులో పడడం జరిగింది అటుగా వెళ్తున్న ఒక వ్యక్తి గమనించి ఆ బాలికను రక్షించడం జరిగింది చెరువు వద్ద ఎపుగా పెరిగిన చెట్ల వలన కోతుల బెడద ఎక్కువగా ఉండడం వలనలి ఆ చిల్లచెట్లను తన సొంత నిధులతో జెసిపి సాయంతో చిల్లచెట్లను తొలగిస్తున్న చాపలమడుగు సర్పంచ్ తమ్మినేని సత్యనారాయణ రెడ్డి (సత్తిరెడ్డి) కి చెన్నంపల్లి ప్రజలు హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎరిక్షన్ బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన శివ కోటేశ్వరరావు




**యర్రగొండపాలెం డిసెంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పుట్టినరోజు వేడుకలు అంగరంగా వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో దోర్నాల పంచాయతీ కార్యదర్శి నలగాటి శివ కోటేశ్వరరావు పాల్గొని గూడూరి. ఎరిక్షన్ బాబుకి శాలువాతో పూల మాలలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రాతకోటలో ఎస్సై నరేంద్ర పర్యటన %--% పల్లె నిద్రతో ప్రజలకు అవగాహన..



**నందికొట్కూర్ డిసెంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పగిడ్యాల మండలం ప్రాతకోట గ్రామంలో ఆదివారం ముచ్చుమర్రి ఎస్సై నరేంద్ర పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించి అనవసర గొడవలలో తలదూర్చి క్రిమినల్ కేసులు నమోదు చేసుకోవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బాల్యవివాహాలు సామాజిక నేరమని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలని అవగాహన కల్పించారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను సులభంగా పరిష్కరించుకోవచ్చని గ్రామస్తులకు తెలిపారు. అనంతరం గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్సై నరేంద్ర స్పష్టం చేశారు.

## మాజీ ఎంపీటీసీ కుటుంబ వేడుకలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల పాల్గొనడం



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలో సబ్ కలెక్టర్ బంగ్లా వెనుక భాగంలో మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెద్ద కుమార్తె కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్య, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు మైలే హిమ శ్రీ రామకుమార్ (వెన్నెల పండు), నేతలు చితుకుల రెడ్డి, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ చాకలి నాగేశ్వరరావు, మహేష్ తదితరులు హాజరయ్యారు.కార్యక్రమానికి వచ్చిన చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులను అభినందించారు.

## జిల్లా స్తాయి పోటీలకు వీరభద్రాపురం ప్రభుత్వ పారశాల విద్యార్థులు ఎంపిక



**యర్రగొండపాలెం డిసెంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** జిల్లా స్తాయి పోటీలకు వీరభద్రాపురం ప్రభుత్వ పారశాల విద్యార్థులు ఎంపికయిన సందరరేగా పారశాల హెచ్.యమ్ సి. హెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్దులు చదువుతో పాటూ క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొని పారశాలకు పేరుప్రతిష్ట?లు తీసుకురావాలన్నారని వ్యాయమ ఉపాద్యాయురాలు పి.సుభాషిని ఒక ప్రకటనలో తెలుపుతూ ఎంపికయిన విద్యార్థుల వివరాలు9వ తరగతి చదువుతున్న లక్ష్మి పవిత్ర,7వ తరగతి చదువుతున్న అవంతిక ఖో ఖో %ఖ%14 విభాగంలో కబడ్డీ %ఖ%17 విభాగంలో 9వ తరగతి చదువుతున్న చిన్నారి ఒంగోలులో జరగే రాష్ట్ర స్తాయి పోటీల సెలక్షన్స్ లో పాల్గోంటారని తెలిపారు,ఈ కార్యక్రమంలో పారశాల బోదనా సిబ్బంది క్రిష?మూర్తి గారు,బాషా గారు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పారశాల విద్యార్థులకు

## క్రీడా దుస్తులు బహుకరణ




**యర్రగొండపాలెం డిసెంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం ప్రభుత్వ పారశాల ప్రధానోపాద్యాయులు షేక్ యం.డి కాశీం ఒక ప్రకటనలో మాట్లాడుతూ పారశాల నుండి విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో కాంస్య పథకం సాధించడం పారశాలకు గర్వకారణమని ఈ విజయానికి శిక్షణనిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు టి.త్రినాధ్, పి. మ్యాథ్యూ లను అభినందిస్తూ మెగా డి.యస్.సి 2025 ద్వారా యర్రగొండపాలెం ప్రభుత్వ పారశాలకు ఎంపికయ్యి నూతనంగా వచ్చినప్పటికీ వ్యాయామ ఉపాద్యాయుడు తుల్లిబిల్లి. త్రినాధ్ విద్యార్థులకు క్రీడామెళుకువలు నేర్పించుటలో అహర్నిశలు శ్రమిస్తున్నాడని అంతేకాక ఉపాద్యాయుని స్వంత నిధులతో క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు క్రీడా దుస్తులు బహుకరించడం స్ఫూర్తిదాయకమని కొనియాడారు.అలాగే నూతనంగా వచ్చిన ఉపాద్యాయులందరూ శివయ్య , రబ్బాని , అన్సారి , జెస్సీ పారశాలకు ప్రధానోపాద్యాయులతోపాటూ ఇనుప బీరువాలను బహుకరించడం వారి సేవా గుణానికి నిదర్శనమని,అలాగే విద్యార్థులకు తరీదునిచ్చిన పారశాల వ్యాయామ ఉపాద్యాయులు తుల్లిబిల్లి. త్రినాధ్, పి.మాథ్యూ లను ప్రత్యేకంగా అభినందించారు ఈ సంధరరేగా పి.డి టి.త్రినాధ్ మాట్లాడుతూ వచ్చే సంవత్సరం క్రీడల్లో విద్యార్థులను జాతీయస్థాయికి ఎంపికయ్యేలా క ృషి చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారని విద్యార్థులను ప్రోత్సహించడంలో తాను కూడా ఎల్లప్పుడూ ముందుంటానని పారశాల హెచ్.యమ్ శ్రీ షేక్ యం.డి కాశీం పాత్రికేయులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పారశాల ఉపాధ్యాయులు కార్యాలయ సిబ్బంది తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ కనక దుర్గమ్మ జాతరలో కంబాల విశేష - జాతర అభివృద్ధికి ?10,116 విరాళం

### మదురుపూడిలో శ్రీ కనక దుర్గమ్మ 36వ జాతర మహెూత్సవాలకు ఘనారంభం

### విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు ప్రత్యేక అతిథిగా హాజరు







**గోకవరం, డిసెంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం మదురుపూడి గ్రామంలో ఆదివారం ప్రారంభమైన శ్రీ కనక దుర్గమ్మవారి 36వ జాతర మహెూత్సవాలు ఆధ్యాత్మిక శోభతో ఆలయ ప్రాంగణాన్ని కళకళలాడించాయి. ఈ మహెూత్సవాలకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. గ్రామ కమిటీ సభ్యులు, భక్తులు గజామాలతో ఘన సత్కారం చేసుకోగా, మహిళలు హారతులు పట్టి ఆయన్ను సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర అభివ ృద్ధికి విరాళం ౧ సంప్రదాయాల సంరక్షణపై పిలుపు జాతర కమిటీకి ?10,116 విరాళాన్ని కంబాల శ్రీనివాసరావు స్వయంగా అందజేశారు. సాంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి భక్తుడి బాధ్యత అన్న ఆయన, ఈ తరహా ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు "ప్రతి దేవాలయంలో ఉత్సవాలు, పూజలు, అన్నసమారాధన కార్యక్రమాలు జరుగుతున్న తీరు ఆనందంగా ఉంది. ఆలయాల అభివ ృద్ధి కోసం భవిష్యత్తులోనూ విరాళాలు అందిస్తూనే ఉంటాను" అని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ సూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, పేదల సంక్షేమానికి ఎల్లప్పుడూ ముందంజలో ఉంటానని పేర్కొన్నారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు**

ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, నాగ రమేష్, వీరాంజలి, కర్రి మణికంఠ, బత్తిన వీరాంజనేయులు, జాజుల నరసింహమూర్తి, చింతల కన్నారావు, పలకం శెట్టి శ్రీను, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, తిరుమల నాదుని సాయిప్రసాద్, బత్తిన సురేష్ కుమార్, అన్నవరం గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసినా స్పందించని ప్రాంతీయ పరిపాలనాధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్. నిద్రపోతున్న పరిపాలనా వ్యవస్థ.




**యానం డిసెంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** యానం నియోజకవర్గంలో పలుచోట్ల ప్రభుత్వ గోడలు,విద్యుత్ స్తంభాలు,శిలా ఫలకాలు,సుస్వాగతం ఆర్చులు,అమర వీరులస్థూపం తదితర ప్రదేశాలలో కటౌట్లు పోస్టర్లు నిండిపోయి చెత్తగా కనిపిస్తున్నా, ప్రజలు సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కిందస్థాయి అధికారుల నుండి ఉన్నతస్థాయి అధికారుల వరకూ యానాం నియోజకవర్గంలో స్పందించకపోవడం నిజంగా ఆశ్చర్యకరం. యానం నియోజకవర్గం లో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా ఎందుకు ఉన్నారు అర్థంకాని పరిస్థితి... ప్రభుత్వ అధికారులకు జీతం మాత్రం సమయానికి తీసుకుంటారు,కానీ ప్రజలకు మరియు ప్రజలు ఇస్తున్న ఫిర్యాదులపై అధికారులు స్పందించాలంటే మైక్రోస్కోప్ (సూక్ష్మదర్శిని)తో వెతకాల్సిన స్థితి అధికారుల పరిస్థితి.. ప్రజలు సంబంధిత అధికారులకు ప్రజాసమస్యలపై చెప్పినా లేక గుర్తు చేసినా,రాత పూర్వకంగా ఇచ్చినా మళ్లీ అదే నిశ్శబ్దం.... వివరాలలోకి వెళితే యానం నియోజకవర్గంలో పలు రహదారుల యానం ప్రవేశముఖ ద్వారములవద్ద కోట్లరూపాయల ప్రజా ధనంతోగ్రెనేట్ తదితర మెటీరియల్ (లోహాల)తో కట్టడాలు కట్టడం జరిగింది...కానీ ఆ- కట్టడాలకు పలురకాల పోస్టర్లు అతికించి ఉండడం మరియు కటౌట్లు పెట్టడం వలన ముఖద్వారాలు ప్రజలు చిత్కరించుకొనే (అసహ్యించుకొనే) విధంగా ఉన్నాయని పలుమార్లు సంబంధిత అధికారుల ద ృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోవడంతో 21-11-25 న ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్ నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ (ప్రజా-ఫిర్యాదులు)లలో ఫిర్యాదు చేయడం జరిగిందని కానీ ఫిర్యాదుచేసి సుమారు 18 రోజులు కావస్తున్నా ప్రాంతీయ పరిపాలనాధికారి ఐ.ఎ.ఎస్ అయిఉండి ప్రజాసమస్యపై స్పందించకపోవడం ఆశ్చర్యంగా ఉందని, యానం నియోజవర్గంలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఉన్నతాధికారిగా ఉన్న ప్రాంతీయ పరిపాలనాధికారికి ప్రజాసమస్యలపై ప్రజలు అధికారులు నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ (ప్రజా-ఫిర్యాదులు)ల లో ఫిర్యాదుచేస్తే ప్రజా- సమస్యనుబట్టి సంబంధిత కార్యాలయాల అధికారులకు బదిలీ చేసి ఇన్నిరోజులలో నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారి చెప్పాలి. అలా నివేదిక ఇవ్వకుండా కింద స్థాయి అధికారులు ఉంటే,చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారి ఉండాలి కానీ దీనికి భిన్నంగా ప్రాంతీయ పరిపాలనాధికారి అంకిత్ కుమార్ ఐ. ఎ.ఎస్ ఉన్నారా?? అని గుసగుసలు వినిపిస్తున్నాయి.. కాకినాడ జిల్లాలో సుమారు 20 లక్షల జనాభాఉన్న జిల్లాలోనే కలెక్టర్ మరియు సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ అధికారులు ప్రతీ సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ (ప్రజా-ఫిర్యాదులు) నిర్వహిస్తూ సుమారు 15 రోజులలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారు. యానం నియోజకవర్గం లో సుమారు 60 వేల జనాభా ఉన్నప్రజలకు అధికారులు ప్రజా సమస్యలపై ఫిర్యాదు చేస్తే ఎందుకు ప్రజాసమస్యలపై పరిష్కారం చూపలేకపోతున్నారు. అధికారుల నిర్లక్ష్య ధోరణి దీనికి కారణమా??అని బహిరంగంగా చర్చించుకుంటున్న ప్రజలు..ఏదిఏమైనా ప్రజలు ప్రజాసమస్యలపై అధికారులకు ఫిర్యాదు చేస్తే స్పందించని అధికారులపై ప్రాంతీయ పరిపాలనాధికారి కొరడాజులిపిస్తే గాని అధికారులు దారికి రారని బహిరంగా చర్చించుకుంటున్న యానం మరియు పలుగ్రామాల ప్రజలు..

## జాతీయ రహదారిపై బైకును ఢీకొన్న లారీ









**చెరుకుపల్లి ,డిసెంబర్ 7, ( అఖండ భూమి న్యూస్ ) :** మండల కేంద్రమైన చెరుకుపల్లి అంబేద్కర్ సెంటర్లో జాతీయ రహదారిపై లారీ ఢీకొని ఇద్దరు అన్న, చెల్లెలికి కాలు విరిగిపోయిన సంఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. మండలంలోని బడేవారిపాలెం గ్రామానికి చెందిన బడే గౌతమ్ జై క ృష? ఇతని సోదరి బడే ఆశ ఇరువురు బైక్ పై చెరుకుపల్లి నుండి గుల్లపల్లి వైపు వెళ్తున్నారు . ఇదే సమయంలో చెరుకుపల్లి అంబేద్కర్ బొమ్మ వద్ద వెనక నుండి వస్తున్న లారీ బైక్ను ఢీకొట్టడమే కాకుండా బైక్ పై నుండి లారీ చక్రాలు వెళ్లడంతో ఇరువురికి కాళ్లు విరిగిపోయాయి. ఇరువురికి తీవ్రమైన రక్త గాయం కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం తెనాలి వైద్యశాలకు తరలించారు. అంబేద్కర్ సెంటర్లో తరచూ వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటం ఇటువంటి ప్రమాదాలకు కారణమవుతుంది. అంతేకాకుండా జాతీయ రహదారిపై మూడు రోడ్ల జంక్షన్లో అంబేద్కర్ స్టాట్యూ ఉండటం కూడా వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని స్థానికులు, ప్రయాణికులు తరచూ వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారిపై ఏ విధమైన స్టాట్యూలు ఉండకూడదని నిబంధన ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం కారణంగా తరచూ ఇక్కడ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. జాతీయ రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని మరోచోట ఏర్పాటు చేస్తామని అధికారులు గతంలో చెప్పినప్పటికీ నేటికీ ఆచరణకు నోచుకోలేదని విద్యావంతులైన దళిత సంఘాల నాయకులు, గ్రామస్తులు ,స్థానికులు ప్రయాణికులు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా తెనాలి నుండి చెరుకుపల్లి వచ్చిన ఆర్టీసీ బస్సులు, లారీ వంటి భారీ వాహనాలు సైతం ఈ విగ్రహం చుట్టూ తిరిగి రావాల్సి వచ్చినప్పుడు జాతీయ రహదారిపై వాహనాలకు ఆటంకం ఏర్పడి వాహనాలు సైతం స్తంభిస్తుండటం రోజువారి ఆటంకంగా మారింది. సమస్యను పరిష్కరించమని ప్రజలు ,ప్రయాణికులు పలమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకున్న దాఖలాలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఇటీవల ఈ జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న ఓ లారీ ఏకంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఢీ కొట్టిన సంఘటన సైతం చోటు చేసుకోవడం పట్ల తీవ్ర ఆందోళన పరిస్థితి సైతం ఇక్కడ నెలకొన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటారా ....! లేక యధారాజా ....తథా ప్రజా.....నట్టుగా వ్యవహరిస్తారో చూడాలి మరి

## అంగరంగ వైభవంగా టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు జన్మదిన వేడుకలు




### విశేష జన ఆదరణతో ఎరిక్షన్ బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఎల్లువ





**యర్రగొండపాలెం డిసెంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు జన్మదిన వేడుకలు కూటమి నేతలు కోలాహలంగా నిర్వహించారు.ముందుగా ఆర్ అండ్ బి బంగ్లా వద్ద భారీ గజమాలతో ఎరిక్షన్ బాబుకు నాయకులు ఘన స్వాగతం పలికారు.అక్కడ నుండి ర్యాలీగా బయల్దేరి పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకల్లో పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం జన్మదిన వేడుకలలో టీడీపీ నేతలు ఎరిక్షన్ బాబుతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా పలువురు నాయకులు మాట్లాడుతూ నిత్యం నియోజకవర్గ ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వ పథకాలను అమలు చేయించడంలో కీలకపాత్ర పోషిస్తూ పేద ప్రజలకు అండగా నిలబడుతున్న నాయకుడు,ప్రజల సమస్యలను తన సమస్యగా భావించి పరిస్కారం చూపుతున్న అలుపెరుగని నేత ఎరిక్షన్ బాబు అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో కోట్ల రూపాయలు నిధులు తీసుకొని వచ్చి నియోజకవర్గ అభివ ృద్ధికి అహర్నిశలు క ృషి చేస్తున్న అభివ ృద్ధి ప్రదాత ఎరిక్షన్ బాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.నియోజకవర్గ వ్యాప్తంగా అధికారులు,నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నోట్ బుక్స్ అందజేశారు.శాలువలు,పూల దండలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు,ఎంపిడివో బండారు శ్రీనివాసులు,సిఐ అజయ్ కుమార్,ఎస్సైలు చౌడయ్య,మహేష్,సంపత్ కుమార్,తహసీల్దార్ మంజునాద్ రెడ్డి,పలు శాఖల ఏఈలు జడ్సన్ పాల్,కిషోర్,రవీంద్ర రెడ్డి,ఎంపిపి కందుల వెంకటయ్య,మండల కన్వీనర్లు చిట్యాల వెంగళరెడ్డి,పోట్ల గోవిందు,మేకల వలరాజు,షేక్ మాబు బాషా,మెట్టు శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్లు సేవ్యా నాయక్,చెవుల అంజయ్య,టిడిపి ఐటీ వింగ్ అధ్యక్షుడు కందుల మల్లికార్జునరెడ్డి,నాయకులు కందుల నారాయణ రెడ్డి,కేసనపల్లి మల్లికార్జున, కంచర్ల సత్యనారాయణ గౌడ్,పయ్యావుల ప్రసాద్,తోట మహేష్ నాయుడు,బివి సుబ్బారెడ్డి,కొత్తమసు సుబ్రహ్మణ్యం,పెరుమాళ్ళ మల్లికార్జున రావు,వేగినాటి శ్రీనివాస్,శనగ నారాయణరెడ్డి,వెంకట కోటయ్య,భవనం మల్లారెడ్డి,కూటమి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని ఎరిక్షన్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఊరి మనిషి ఉజ్జిని అనిల్...!



(అఖండ భూమి)డిసెంబర్ 07చండూరు మండలం : ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలంటారు మన పెద్దలు. చండూరు మండలం గుంద్రపల్లి గ్రామానికి చెందిన యువ నేత ఉజ్జిని అనిల్‌రావు తీరు అలాగే ఉందంటున్నారు ఆగ్రామస్థులు. జరుగుతున్న సర్పంచి ఎన్నికల్లో భార్య ఉషను బరిలో దించారు అనిల్. ప్రచారం గురించి పక్కన పెడితే ఆయన సింపుల్ సిటీ గురించే అంతా మాట్లాడుకుంటున్నారు అంటే అతిశయోక్తి కాదు. చెట్నీస్ రెస్టారెంట్లు అంటే ఎంతో ఫెమస్స్ అని అందరికి తెలుసు. నిత్యం బిజినెస్ బిజీ ఎంతో ఉంటుంది. కాని మరో పక్క ఈయనకు ఊరన్న ఊరిలోని ప్రజలన్న ఎంతో మక్కువ. అందరికి నోట్లోనాలుకలా ఉంటాడని ఎవరిని అడిగినా చెబుతున్నారు. అసలు గర్వమే ఉండదని అంటున్నారు. చిన్న పెద్దా, ఉన్నోడు...లేనోడు అనే బేధం లేకుండా అందరిని అప్యాయంగా పలకరిస్తాడు అని పలువురు చెపుతున్నారు. గ్రామంలో కార్లు కాకుండా కాలినడకన అది కూడా మాములు చెప్పులతో తిరుగుతుండటం ఇపుడు అందరి చూపు ఆయన మీద పడెలా చేసింది. గ్రామంలో ఆపద సాపద అంటే ఆదుకుంటాడు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు తన వంతు సాయం చేస్తుంటాడు. యువతకు నోట్లో నాలుకలా ఉంటు కలివిడిగా ఉంటాడు అనిల్. సర్పంచి బరిలో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. అన్ని వర్గాల ప్రజల మద్దతు ఈయనకు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో ఎంపీటీసీ ఎన్నికలో ఓడిపోయిన సెంటిమెంట్ కూడా ఈ సర్పంచ్ ఎన్నికలో కలిసివస్తుందని.... ఈయన వివాద రహితుడిగా ఉండటం, ఆరోపణలు ఏమి లేకపోవటం వంటి అనేక అంశాలు కలిసి రానున్నాయని, గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు అంతా అనుకుంటున్నారు...

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తా....

### వార్డు సభ్యులకు హామీ ఇస్తున్న చంద్రశేఖర్...



**యాదగిరిగుట్ట డిసెంబర్ 7.(అఖండభూమి న్యూస్):** ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనకు వార్డు సభ్యునిగా అవకాశం ఇస్తే, వార్డు అభివృద్ధితో పాటు గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని వార్డు సభ్యునిగా పోటీ చేస్తున్న కర్రె చంద్రశేఖర్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఆదివారం నాడు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కర్రే వెంకటయ్య కత్తెర గుర్తుకు, వార్డు సభ్యునిగా గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆయన ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ఎంపిటీసీ సభ్యులుగా, సర్పంచ్ గా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిన కర్ర వెంకటయ్య నేతృత్వంలోని గ్రామ అభివృద్ధి కోసం మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వంపై తమదైన శైలిలో పోరాడుతున్న తమకు అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోటె శేఖర్, పల్లపు రాజశేఖర్, మల్లేష్, శ్రీధర్, పుచ్చుల నరసింహులు, కర్రె చింటూ, మధు, తదితరులు పాల్గొన్నారు....

## సహదేవ్ విజయం ద్వారా ప్రజా ఉద్యమాలకు చేయూతనివ్వండి....

### ప్రజలను కోరిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేతలు....





**ఆలేరు డిసెంబర్ 7. (అఖండభూమి న్యూస్):**ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బలపరిచిన ప్రజా ఉద్యమ నాయకులు ఇక్కిరి సహదేవ్ కు ఓటు వేసి, ప్రజా ఉద్యమాలకు చేయూతనివ్వాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ ప్రజలను కోరారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఇక్కిరి సహదేవ్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గ్రామ శాఖ కార్యదర్శి మారుజోడు సిద్దేశ్వర నేతృత్వంలో నిర్వహించిన ఇంటింటికి ప్రచార కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ సహదేవ్ రైతు ప్రయోజనాల కోసం నిరంతరం ఆలోచించే వ్యక్తి అని అన్నారు. వ్యాపార దృక్పథం, దోపిడి స్వభావం లేకుండా నిరంతరం ప్రజల పక్షాన నిలబడి, ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించే నిబద్ధత కలిగిన నాయకుడు అని చెప్పారు. ప్రస్తుతం ఎన్నికలను రాజకీయాలుగా మారుస్తున్న తరుణంలో ప్రజల పక్షాన నిలబడి, ప్రజల కోసం పనిచేసే అభ్యర్థిని గెలిపించుకొని, గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రజలు సహకరించి, ప్రజా ఉద్యమాలకు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, జిల్లా నాయకులు కళ్లెపు అడివయ్య, రాజా మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, కొత్తపేట వీరమల్లు, మారుజోడు కుమార్, గజరాజు మధు, వడ్డేపల్లి బాలరాజు, నల్ల నరసింహారావు, ఎలగందుల సిద్ధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## ఎక్స్ పైరీ! మతం ఊహ సైన్స్ ఋజువు!

మతం నమ్మకం సైన్స్ శాస్త్రం!

ఊహలు,నమ్మకాలతో సుదీర్ఘ కాలం మనిషి ప్రయాణం!సైన్స్ తో జీవనం కొంతకాలం గానే! మతం కాలం ముగిసిపోయింది! సైన్స్ తో మొదలైంది! నూనెదీపం అప్పటికి అది గొప్ప సైన్స్! ఎలక్ట్రిక్ బల్బ్ వచ్చాక నూనెదీపాన్ని వదిలేసాం! మతం స్థానంలో సైన్స్ వచ్చింది మతాన్ని వదిలేయాలి! వదలకపోవటంవల్లే బాధలుపెరిగాయి! దోపిడీదొంగలు మతాన్ని వదలరు! ఇన్నాళ్లు దాని నీడలో బతికారు వాళ్లు! దాన్ని వదిలేస్తే వాళ్ల బతుకుతెరువు సంగతి? వాళ్లువదలరు-మిమ్మల్ని ముందుకు వెళ్లనివ్వరు! ఆ దోపిడీదొంగలెవరో మీరే గ్రహించాలి! నేనుచెపితే -వాళ్ళ'మనో భావాలు'దెబ్బతింటాయి! పైగా పెద్దమనుషుల మనం తిట్టగలమా? సత్యం చెప్పటం కష్టం నిజం నిప్పులాంటిది! నిజం చెప్పి ఓసినిమాలో హీరోకు చచ్చేపనైంది! మీరే ఆలోచించండి నిజం బోధపడుతుంది! కాలపరిణామంలోకొన్ని హరించుకుపోతాయ్! వాటిని వదిలేయాలి వదలకపోతే ప్రమాదం! మాత్రలు వేసుకుంటే రోగంతగ్గుతుంది! ఎక్స్ పైరీమాత్రలువేస్తే ప్రాణాలే పోతాయి! మతంకూడా అంతే ఎక్స్ పైరీ ఐపోయింది! మతమాంత్రికులున్నారు జాగ్రత్త పదండి! ఎక్స్ పైరీ మందులిచ్చి మిమ్మల్నినాశనంచేస్తారు

-తమ్మినేని అక్కిరాజు హైదరాబాద్ 7-12-2025

## తలసేమియా కరపత్రాలను ఆవిష్కరించిన గంజి రాజమౌళి గుప్తా...

### మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తాం..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ డిసెంబర్ 7 (అఖండ భూమి న్యూస్) :** హైదరాబాదు లోని ముషీరాబాద్ 2026 ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా ఈ రోజు తలసేమియా అవగాహనకు సంబంధించిన కరపత్రాలను ఐవిఎఫ్ సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్,ప్రముఖ సమాజ సేవకులు గంజి రాజమౌళి గుప్తా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గంజి రాజమౌళి గుప్తా మాట్లాడుతూ 2026వ సంవత్సరంలో ఐవిఎఫ్ తెలంగాణ మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం సంయుక్త ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు మెగా రక్తదానాలను మరిన్ని నిర్వహిస్తామని అంతేకాకుండా తలసేమియా వ్యాధి రాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని దీనిపైన రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. తల సేమియా చిన్నారుల కోసం నిరంతరమైన రక్తదాన కార్యక్రమాల నిర్వహిస్తూ వేలాదిమంది చిన్నారుల ప్రాణాలను కాపాడుతున్న ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, ఐవిఎఫ్ యువజన విభాగం రాష్ట్ర నాయక

## చామలపల్లిలో దూసుకుపోతున్న కాటం రవి....!

### మనసులను ఆకట్టుకుంటున్న మ్యానిఫెస్టో

**(అఖండ భూమి)డిసెంబర్ 07 చండూరు మండలం :** చండూరు మండలం చామలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచి అభ్యర్థి కాటం రవి ప్రచారంలో దూసుకుపోతున్నారు. సర్పంచి ఎన్నికలకు సంబంధించి ప్రత్యేకంగా మ్యానిఫెస్టో విడుదల చేసి గెలుపే లక్ష్యంగా ఈ యువ నాయకుడు ముందుకు సాగుతున్నాడు. అధికార పార్టీ కావటం అందులోను గ్రామంలో ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు చేసిన అపార అనుభవం ఇతనికి ఉందని రాబోవు రోజుల్లోనూ మరిన్ని గ్రామానికి ఉపయో పడే పనులు చేస్తాడనే నమ్మకం ఉందని గ్రామస్థులను పలకరిస్తే అంటున్నారు. 2012 నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటు గ్రామస్థులకు నిరంతరం అందుబాటులో ఉంటు కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటు వస్తున్నాడని ఆయనకే తమ ఓటు వేస్తామని పలువురు ప్రజలు అంటున్నారు. ఇప్పటికే తాను గ్రామంలో ప్రభుత్వ నిధులతో రూ. లక్షల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించారు. సొంత డబ్బులతో గ్రామం ఆరంభంలో కమాన్(స్వాగత తోరణం నిర్మించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆశీస్సులతో తాను సర్పంచిగా గెలవటం ఖాయమని కాటం రవి ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి స్ఫూర్తితో తాను గ్రామంలో ఆర్థిక సాహాయాలు చేస్తు , పిలిస్తే పలికే వ్యక్తిగా ఉంటున్నానని రవి తెలిపారు. ఏ పదవి లేకుండానే తాను గ్రామాభివృద్ధికి పాటు పడ్డానని ఇక సర్పంచిగా గెలిపిస్తే ప్రజల రుణం తీర్చుకోవటం కోసమే పనిచేస్తానని అంటున్నారు. గ్రామంలో సీసీరోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు నీటి సమస్య పరిష్కరించటం, పొలాలకు వెళ్లే లింక్‌రోడ్లను పక్కగా ఏర్పాటు చేయించటం, గ్రంథాలయం ఏర్పాటు చేస్తానని అంటున్నారు. సీతారామచంద్రస్వామి దేవాలయానికి వెళ్లే మార్గంలో సీసీరోడ్డు, కరెంటు స్తంభాలు, లైటింగ్ ఏర్పాటు చేస్తానన్నారు. సాగు నీటి సమస్య పరిష్కారం కోసం శేషిలేటి వాగు నుంచి చామకుంట చెరువుని నింపేలా చేస్తానని అంటున్నారు. గ్రామ పంచాయతీ తరుపున ఉచిత వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయిస్తానని అంటున్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని అంటున్నాడు. అధికార పార్టీ కావటం రాజకీయంగా ఆర్థికంగా బలంగా ఉండటం, గ్రామంలో ఇప్పటికే అభివృద్ధి పనులు చేసిన అనుభవం ఉండటంతో రవికి గెలుపు అవకాశాలు ఎక్కువగానే ఉన్నట్లుగా పలువురు బహాటంగానే అంటున్నారు...



## సర్పంచ్ అధికారాలు, విధుల ను తెలుసుకుందాం...




### వైద్య ఉమాశేషారావు లెక్చరర్ ఇన్ సీవీక్స్..

**కామారెడ్డి డిసెంబర్ 7,(అఖండ భూమి జిల్లాప్రతినిధి) :** ప్రతి పల్లె చైతన్యం తో ఎన్నికల్లో మునిగి ప్రతి ఇంటా వినబడుతున్న మాట సర్పంచ్ ఎన్నికలు, వార్డు సభ్యుల ఎన్ని కలు, ఈనాడు దేశ రాష్ట్ర రాజ కీయాల్లో పేరున్నవి నాయకు లు ఒకనాడు గ్రామ స్థాయినుం చి నాయకులు గా ఎదిగినవారే 2018 తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచ్ పదవి కాలం వేతనాలు, తొలి గింపు అధికారాలు గురించి తెలుపుతుంది.దేశానికి తొలి పౌరుడు రాష్ట్రపతి ఎలాగో, గ్రామానికి సర్పంచ్ అలాగా, ఆయన గ్రామ రాజకీయాల్లో కేంద్రబిందువుగామారుతాడు.అధికారిక లెక్కలుకన్నవ్యయం చాలా చాలా ఖర్చు చేస్తున్నా రు. పార్టీ గుర్తులకు అతీతంగా జరిగి న వాటి ప్రభావం ఏ మా త్రం తగ్గట్లేదు.సర్పంచ్ యొక్క బాధ్యతలు(గ్రామ పంచాయతీ అన్ని కట్టుబాట్లు,నిర్ణయాలను అమలుపరచడం,పంచాయతీ కార్యదర్శిపనినినియంత్రించడం,వారు చేసే పనిని పరిశీ లించిసక్రమంగానిర్వహించడం,గ్రామం లో పరిశు భ్రత నిర్వ హణ,పచ్చదనం ఉండేటట్లు చూసి,గ్రామాల నర్సరీలు నిర్వ హణ చూడడం మంచి నీటి నిర్వహణ,డ్రైనేజీనిర్వహణ,గృహాల నిర్మాణాలు, వ్యాపార సముదాయలనిర్వహణ,రోడ్డులు,వీధి దీపాల నిర్వహణ ఒక గ్రామ అభివృద్ధి,అభివృద్ధి లే మి అనేది సర్పంచ్ ల సామ ర్థ్యంనునిర్ణయిస్తుంది.స్థూలంగా సర్పంచ్ అధికారులు ఈ విధంగా ఉంటాయి.ఆర్థిక అధి కారం:ఖాతాల నిర్వహణ ను పర్యవేక్షిందం,ఖర్చులు చ ట్ట బద్ధంగా జరుగునట్లు చూడ డం,ఆడిట్ కు సహకరించడం సామాజికబాధ్యతలు: సామాజికఐక్యత, మహిళరక్షణ, బాలలసంక్షేమానికికృషిచేయడం,శుభ్ర గ్రామం ఆరోగ్య గ్రామం కార్యక్రమాలకు నాయకత్వం,పర్యావరణ పరిరక్షణ, న్యాయ శాంతి భద్రతా సంబంధిత అధికారులు:చిన్న చిన్న తగాదాలు పరిష్కరించే అధి కారం,గ్రామం లో శాంతి భద్ర త,శుభ్రత,ఆరోగ్యం పరిరక్షణ కు చర్యలు తీసుకోవడంఅభి వృద్ధివిధులురహదారులు, కాల్వలు పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల నిర్వహణ,ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయిలో అమలు చేయడం,ఉదాహరణ ఎన్.ఆర్.ఇ.జి.ఏ,పింఛనలు,హౌసింగ్ మొదలగునవి.పౌరి పాలన అధికారులు: గ్రామ పంచాయతీ సమా వేశాలను నిర్వహించడంపంచాయతీ తీర్మానాలను అమలు చేసే అధికారం పంచాయతీ కార్యా లయం సిబ్బంది పై పర్యవేక్షణ, వివిధ అభివృద్ధి పథకాలు అమలుపర్యవేక్షణ,73రాజ్యాంగ సవరణ చట్టంప్రకారం ప్రతి గ్రామపంచాయతీ కి గ్రామసభ ఉంటుంది.4 నెలలకు ఒక్క సారి సమావేశం జరపాలి. గ్రామం లోని రిజిస్టర్ ఓటర్లు అందరు సభ్యులే.సర్పంచ్ అధ్యక్షత వహిస్తారు.ఇది గ్రామ పంచాయతీశాసననిర్మాణఅంగం.గ్రామ పంచాయతీ పని తీరును కార్యక్రమాలనుపర్యవేక్షిస్తుంది

**గ్రామ సభ సమావేశాలు నిర్వ హించ క పోతే కలెక్టర్ చర్యలు** తీసుకుంటారు.తొలిగింపు. ప్ర త్యేక పరిస్థితులు తప్ప ప్రత్యేకంగా ఎన్నికైన సర్పంచ్ ను తొలగించాలేరు .పంచాయితీ నిధులుదుర్వి నియోగం ,చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్ప డితే జిల్లా కలెక్టర్ వివర ణ కోరి నిర్ధారణఅయితే తొలిగిస్తారువేతనం. 2021 ముందు నెలకు 5 వెలు గౌరవ వేతనం ఉండేది ప్రస్తుతం6500 వందలుఉన్నాయి.

## ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాల కు మద్దతు ఇవ్వాలి...















### సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి....

### ప్రజలను కోరిన ప్రభుత్వ విప్ బీర్ల...

**ఆలేరు డిసెంబర్ 7.(అఖండభూమి న్యూస్):** ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు మద్దతుగా ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి, ప్రజా ప్రభుత్వానికి తోడుగా ఉండాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ప్రజలను కోరారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఆయన పోటీ చేస్తున్న అభ్యర్థులత, ప్రజలను కలిసి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు అందించేందుకు ధ్రువీకరణగా నిలిచే ఆహార భద్రత కార్డులను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన సంవత్సరంలోపే అర్హులైన ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కార్డులను అందజేయడంతో పాటు సన్నబియ్యాన్ని సైతం ఇస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలోని మహిళల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తూ, కోటీశ్వరులను చేయడమే ప్రధాన ఉద్దేశం గా ముందుకు సాగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు మద్దతు తెలుపుతూ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## రాష్ట్రం నుండి ఎంపీగా ఎన్నికైన కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడం దురదృష్టకరం....

### భువనగిరి ఎంపీ చామల ఆరోపణ....



**భువనగిరి డిసెంబర్ 7.(అఖండభూమి న్యూస్):** ప్రపంచానికి తెలంగాణ ఖ్యాతిని చాటి చెప్పేందుకు రాష్ట్రములోని ప్రజా ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి దేశ, విదేశాల నుండి 3000 మంది ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్లోబల్ సమ్మిట్ కు శ్రీకారం చుట్టారని కొనియాడారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో తప్పులు జరిగితే కేంద్రమంత్రిగా పనిచేస్తున్న కిషన్ రెడ్డి మౌనంగా ఉన్నారని ఆరోపించారు. తెలంగాణకు 13 లక్షల కోట్ల రూపాయలను కేంద్రం నుండి తెచ్చామని కిషన్ రెడ్డి చెప్పడం సమంజసం కాదని అన్నారు. తెలంగాణకు 13 లక్షల కోట్లు వస్తే ఎనిమిది లక్షల కోట్లు అప్పు ఎందుకు అవుతుందో కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతినెల 8 వేల కోట్ల రూపాయల గత ప్రభుత్వ అప్పులను ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కడుతుందని వివరించారు. కుటుంబ పాలనలో తెలంగాణను దోచుకుంటుంటే కిషన్ రెడ్డి ఎందుకు రాష్ట్రాన్ని కాపాడలేకపోయారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ఓట్లతోనే కిషన్ రెడ్డి ఎంపీగా గెలిచి, కేంద్ర మంత్రిగా పనిచేస్తున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. కిషన్ రెడ్డి దొంగలెక్కలతో 13 కోట్ల రూపాయలు తెచ్చామని చెప్పడం సమంజసం కాదని అన్నారు.13 లక్షల కోట్లు ఏ శాఖకు తెచ్చారో కిషన్ రెడ్డి బహిరంగ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. చౌరస్తాలో మైకు తీసుకొని దొంగలకు చెప్పడం కాదు, 13 లక్షల కోట్లు ఎప్పుడు తెచ్చారో కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వివరించాలని సూచించారు. గత రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని, కేంద్ర మంత్రులను కలిసి మెట్రో రెండోదశ, మూసి పునర్జీవం, త్రిబుల్ ఆర్, కొత్త ఎయిర్పోర్టుల కోసం కలిసి విన్నవించుకున్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఓట్లతో ఎంపీగా గెలిచిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటూ, రాష్ట్ర ప్రతిష్ట తను దిగజార్చే విధంగా వ్యవహరించడం దురదృష్టకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావలసిన సెమీ కండక్టర్ ప్రాజెక్టు రాత్రికి రాత్రే ఆంధ్రప్రదేశ్కు తరలిస్తుంటే, కేంద్ర మంత్రిగా పనిచేస్తున్న కిషన్ రెడ్డి ఎందుకు అడ్డుకోలేదో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని చెప్పారు. 18వ లోక్సభలో చంద్రబాబు నాయుడును ప్రసన్నం చేసుకోవడానికి బిజెపి నాయకులు ఏపీకి సెమీ కండక్టర్ ప్రాజెక్టు ఇచ్చారా లేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్న చిత్తశుద్ధితో రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని వివరించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా సన్న బియ్యం లబ్ధిదారులకు ఉచితంగా ఇస్తున్నారా అని నిలదీశారు. ఏ రాష్ట్రంలో అయినా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం బిజెపి ప్రభుత్వం ఇచ్చిందో కిషన్ రెడ్డి బహిరంగంగా తెలపాలని సూచించారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ అయిందో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పగలరా అని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణ ఖ్యాతిని పెంచుతుంటే, ప్రజల ఓట్లతో గెలిచిన బిజెపి ప్రజా ప్రతినిధులు సహకరించకుండా శాపనార్థాలు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ పేరుతో మూడు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడును తేవాలని ప్రజా ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే కిషన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేయడం, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఇందిరా పార్క్ లో ధర్నా చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. రాష్ట్రానికి మంచి జరుగుతుంటే బిజెపి నేతలు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు బిజెపి కుట్రలను గమనించి, తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధికి మీకున్న శక్తిని కిషన్ రెడ్డి వినియోగించి, తెలంగాణ అభివృద్ధి జరిగితే కిషన్ రెడ్డికి మంచి పేరు వస్తుందని సూచించారు. తెలంగాణ కు కేంద్ర ప్రభుత్వం 13 లక్షల కోట్లు ఇస్తే, జూబ్లీహిల్స్ ఉపయోగము ఎన్నికల్లో బిజెపికి డిపాజిట్ ఎందుకు పోతుందో నెమరు వేసుకోవాలని చెప్పారు. మంచి చేస్తున్నారని భావిస్తే బిజెపిని ప్రజలు మూడవ స్థానంలో ఎందుకు కూర్చోబెడతారో గమనించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులు వస్తే కంటోన్మెంట్ ఉపయోగి%శీ% ఎన్నికల్లో బిజెపి ఎందుకు ఓడిపోయిందని ప్రశ్నించారు. గ్లోబల్ సమ్మిట్ కు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ హాజరై, కార్యక్రమానికి వస్తున్న ప్రతినిధులకు భరోసా కల్పించాలని సూచించారు. కార్యక్రమానికి దూరంగా ఉండి రాష్ట్ర ప్రజల దృష్టిలో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు శత్రువులుగా కావద్దని కోరారు....

## పెద్దపల్లి పై యాదాద్రి భువనగిరి జిల్లా బాలుల కబడ్డీ జట్టు విజయం....



**ఆలేరు డిసెంబర్ 7.(అఖండభూమి న్యూస్):** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో డిసెంబర్ 5 నుండి 7 వరకు జరుగుతున్న 51వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలలో రెండవ రోజు జరిగిన ప్రీ క్వార్టర్ ఫైనల్స్ లో పెద్దపల్లి జిల్లా జట్టుపై యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు 32 పాయింట్లు తేడాతో ఘనవిజయం సాధించింది. అంతకుముందు జరిగిన పోటీలలో జనగామ జిల్లా జట్టుపై యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు మూడు పాయింట్ల తేడాతో విజయం పొంది ప్రీ క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను, కోచ్ పూల చంద్రకుమార్, మేనేజర్ సమ్మయ్య, ప్రదీప్ లను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి, కోశాధికారి గంధమల్ల రాములు, సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు చిందం విజయ్ కుమార్, సురేందర్, మంగళగిరి నరేష్, రామ కొండల్, తదితరులు అభినందించారు....

## అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు....



**వలిగొండ డిసెంబర్ 7.(అఖండభూమి న్యూస్):** ఎయాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు మెడలో కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న వినూత్న హాస్పటల్



**సూర్యాపేట, డిసెంబర్ 07,(అఖండ బూమి న్యూస్):** పట్టణంలోని వినూత్న హాస్పిటల్ లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ఉర్లుగొండ అభివృద్ధి కమిటీ చైర్మన్ డా.ఊర రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్యాస్ట్రో,న్యూరో ఉచిత వైద్య శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రతి సామాజిక బాధ్యతగల వ్యక్తి కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాలను సద్వినియోగం చేసుకుంటూ,ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజల జీవితాల్లో గొప్ప మార్పు తీసుకువస్తాయని చెప్పారు.ముఖ్యంగా గ్యాస్ట్రో, న్యూరో వంటి కీలక విభాగాల్లో ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకుని,తీవ్రమైన వ్యాధుల నుంచి రక్షణ పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది నగేష్,మధుకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## కన్నెపల్లిలో పోలీస్ ప్లాగ్ మార్చ్






**బెల్లంపల్లి డిసెంబర్ 07(అఖండ భూమి న్యూస):**బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, తాండూర్ సిఐ అధ్వర్యంలో తాండూర్ సర్కిల్లోని తాండూర్ కాసీపల్లి భీముని మాదారం పోలీస్ స్టేషన్స్ సిబ్బంది ఆధ్వర్యంలో కన్నెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ గ్రామపంచాయతీలు అయినా నాయకన్ పేట,వీగం,అలాగే కన్నేపల్లి గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ...రాబోవు గ్రామపంచాయతీ ఎన్నికలల్లో పోటీ చేయు అభ్యర్థులు వారి వారి ప్రచారాన్ని నిర్వహించుకోవాలని అనవసరమైన గొడవల జోలికి వెళ్లి కేసుల్లో పడకూడదు ఎలక్షన్లో కేసులైనట్లేదే భవిష్యత్తులో ఉద్యోగం రావడానికి అవకాశం లేకుండా పోతుంది కావున ప్రతి ఒక్కరు జాగర్త ఉండాలి అని తెలియజేసినారు ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కు ను నిర్భయంగా వినియోగించు కోవాలి దానికి పోలీస్ వారు తగినంత బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎలక్షన్ కు సంబంధించినటువంటి ఎటువంటి ఫిర్యాదు నైనా డైల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని ఏసిపి తెలిపారు...

## సహస్ర గీతార్చనలో శ్రీ మారుతి విద్యా నికేతన్ విద్యార్థుల ప్రతిభ



**సూర్యాపేట, డిసెంబర్ 06,(అఖండ బూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రవి మహల్లో భగవద్గీత జయంతి పురస్కరించుకొని సహస్ర గల గీతార్చన కార్యక్రమాన్ని దేవాలయాలు, ధార్మిక సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సూర్యాపేట శాంతినగర్లోని శ్రీ మారుతి విద్యా నికేతన్ హై స్కూల్కు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభను కనబరిచారు. బి. నయోమి (8వ తరగతి) మొదటి బహుమతి, బి. సహస్ర (5వ తరగతి), ప్రత్యేక బహుమతి విజేతలను స్కూల్ చైర్మన్ మీలా మహదేవ్, ప్రిన్సిపల్ శ్రీలత రెడ్డి, స్కూల్ ఇంచార్జ్ సత్యనారాయణ రెడ్డి అభినందించారు.

## జ్యోతిష్కుడు సలహాతో సర్పంచ్ ఎన్నికల బరిలోకి దిగిన దంపతులు....



**బీబీనగర్ డిసెంబర్ 7.(అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల బరిలో జ్యోతిష్కుడి సలహా మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ సర్పంచ్ ఎన్నికల బరిలో నారగోని మహేష్ గౌడ్, తన భార్య శ్రీలతతో కలిసి పోటీలోకి దిగారు. జ్యోతిష్కుడు ఇచ్చిన సలహా మేరకు భార్యాభర్తలు ఇద్దరు బరిలో ఉంటే విజయం ఖాయమని భావించి ఆయన శ్రీలతను నామినేషన్ వేయించినట్లు ప్రజలు తెలిపారు. అధికారులు విడుదల చేసిన బ్యాలెట్ పత్రాల్లో ఇద్దరి పేర్లు ఉండడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. విజయం ఎవరిని వరిస్తుందో ఎన్నికల ఫలితాలలో తేలనుంది....

## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు




**సూర్యాపేట, డిసెంబర్ 07,(అఖండ బూమి న్యూస్):** జిల్లా కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ సభ్యులు, రాచకొండ శ్రీనివాస్ గృహప్రవేశం ఆదివారం తెల్లవారుజామున నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించగా ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్కొప్పుల వేణ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ తో పాటు సుధాకర్ పివిసి డైరెక్టర్ మీలా వాసుదేవ్, మాజీ కౌన్సిలర్ కక్కిరే ని శ్రీనివాస్ గుప్త లు హాజరయ్యారు.

## స్థానిక ఎన్నికల పైన అవగాహన సదస్సు సద్వినియోగం చేసుకోవాలి : ఎస్సై సంజీవరెడ్డి..!!!



**(అఖండ భూమి)డిసెంబర్ 07గట్టుప్పల్ మండలం :** స్థానిక గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ పైన అవగాహన సదస్సు వెల్మకన్నె గ్రామ ప్రజలకు విజ్ఞప్తి అనగా ఈరోజు గట్టుపల్ మండలంలోని వెల్మకన్య గ్రామం రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుని ప్రతి పౌరుడు స్వతంత్రంగా ఓటు హక్కుని వినియోగించే..రాజకీయ నాయకులు నుండి డబ్బు మద్యం నికి ఓటుని అమ్ముకోకూడదు అనే అంశం పైన వెల్మకన్య గ్రామంలో సాయంత్రం 5 గంటల సమయంలో బస్టాండ్ ఆవరణంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుంది కావున వెలమ కన్య గ్రామ యువకులు వివిధ రాజకీయ నాయకులు మహిళలు ఈ సదస్సును సద్వినియోగపర్చుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు ముఖ్య అతిథులు విచ్చేసిన చండూరు సిఐ ఆదిరెడ్డి,గట్టుప్పల్ ఎస్సై సంజీవరెడ్డి, కానిస్టేబుల్ ఆఫ్రీన, కానిస్టేబుల్ సుదర్శన్, కానిస్టేబుల్ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు...

## ఉద్యోగానికి రాజీనామా చేసి, సర్పంచ్ గా బరిలోకి దిగిన అమరావతి....




**మోటకొండూర్ డిసెంబర్ 7.(అఖండభూమి న్యూస్):** ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో అంగన్వాడి ఉద్యోగానికి రాజీనామా చేసి యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని నూతనంగా ఏర్పడిన ఆబిత్ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా అమ్మనబోలు మూడవ టీచర్ గా పనిచేస్తున్న నాయిని అమరావతి అలియాస్ వసంత సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో బరిలోకి దిగారు....

## ఇంటింటికి ప్రచారం చేసిన మాజీ ఎంపీపీ , సర్పంచి అభ్యర్థి...



**వలిగొండ డిసెంబర్ 7.( అఖండ భూమి న్యూస్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఆరూరు గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి పోలేపాక సురేందర్ కు మద్దతుగా అఖిలపక్ష నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అరూరుడెవలప్మెంట్ కమిటీ చైర్మన్ ,సి ఎన్ రెడ్డి , తుమ్మల నరసయ్య సేవాసమితి, తుమ్మల శ్రీనివాస్, బండారు నరసింహారెడ్డి, తుమ్మల కృపాకర్ సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, యువ నాయకులు చిట్టె డి అభితేజ్ రెడ్డి ( నాని) వలిగొండ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, మాజీ సర్పంచులు జినుకల దానయ్య, పోలేపాక చెమ్మయ్య, మాజీ ఎంపీటీసీలు బైకాని ముత్యాలు, పోలేపాక చంద్రయ్య, సింగిల్ విండో డైరెక్ట ర్ ఆవుల స్వామి మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్, గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాలశంకర్ , మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు నిమ్మల రవికుమార్ , ఆరూరు రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి సంతోష్ కుమార్, ఓరుగంటి రామచంద్రం , వెర్మినేటి శ్రీనివాస్, రెబ్బసు సత్యనారాయణ వెలిమినేటి యాదగిరి జినుకల ఉదష్,కళ్లెం వీరస్వామి, నానుభాల నవీన్,కళ్లెం ఉదయ్,యువ నాయకులు కోయగూర మధు, మీసాల మత్స్యగిరి, పెద్ద సంఖ్యలో నాయకు లు మహిళలు.పాల్గొన్నారు...

## ప్రపంచీకరణ పేరుతో విధ్వంసాన్ని ఆపాలి....

### తెలంగాణ సాహితీ సంస్థ రాష్ట్ర కార్యదర్శి ఆనందచారి డిమాండ్....



**భువనగిరి డిసెంబర్ 7.(అఖండభూమి న్యూస్):** పాలక ప్రభుత్వాలు ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్ పేరుతోమానవ సంబంధాల మధ్య జరిగే విధ్వంసాలను నిరోధించేందుకు తెలంగాణ సాహితీ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని ఆ సంస్థ రాష్ట్ర కార్యదర్శి కే ఆనందచారి అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని తెలంగాణ హోటల్లో జరిగిన తెలంగాణ సాహితీ సంస్థ ఆవిర్భావ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సంబంధాల మనుగడ కోసం తెలంగాణ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యవంతం చేసి, పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితీ సంస్థ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి....

### ఎన్నికల అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్....



**యాదగిరిగుట్ట డిసెంబర్ 7.(అఖండభూమి న్యూస్):** ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత పోలింగ్ జరిగే ప్రాంతాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. ఆదివారంనాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఎన్నికల అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ డి గణేష్ నాయక్, ఎంపీడీవో, ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు....

## ప్రజాసేవ కోసం ఉద్యోగానికి రాజీనామా చేసిన సుధారాణి....



**ఆలేరు డిసెంబర్ 7. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో అంగన్వాడి టీచర్ గా పనిచేస్తున్న జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి గత 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి, ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చి, కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచు అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు, ప్రజల సహకారం మీదకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.....

## 3వేల కోట్లతో ఆర్మూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా

బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలన లో ఆర్మూర్ కు స్వర్ణయుగం..

వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రి, రెవెన్యూ డివిజన్ తీసుకొచ్చా..

రూ.20 కోట్లతో సిద్దులగుట్టకు ఘాట్ రోడ్డు నిర్మాణం చేశా..

రూ.150 కోట్లతో పంచగూడ వంతెన నిర్మాణం పూర్తి చేయించా..

అన్ని సామాజిక వర్గాలకు కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం చేశా..

ఆర్మూర్ పట్టణంలో ఉన్న భేటీ, సీసీ రోడ్లు నేనే వేయించా..

ఒక్క ఆర్మూర్ పట్టణంలోనే వంద కోట్లతో రోడ్లు వేయించా..

అంబేడ్కర్ చౌరస్తాను సుందరీ కారణంగా తీర్చిదిద్దా..

నియోజక వర్గంలో రోడ్డు లేని ఊరుందా?.. జీవన్ రెడ్డి పేరు లేని స్కీముందా?

ఎత్తిపోతల పథకాలన్నీ తొలి సీఎం కేసీఆర్ కెసిఆర్ ఇచ్చినవే..

పదేళ్ళలో అభివృద్ధి పథకాలతో గ్రామాల రూపు రేఖలే మారాయి..

కాంగ్రెస్ ఇచ్చిన, బీజేపీ తెచ్చిన ఒక్క పథకం పేరు చెప్పగలరా..

రెండేళ్లలోనే ఆర్మూర్ ను అంధకారమయం చేసిన కాంగ్రెస్, బీజేపీలు పార్టీలు..

కాంగ్రెస్ ఇంచార్జి పీవీఆర్ అవినీతిలో టాప్, బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అభివృద్ధిలో ఫ్లాఫ్ ..

కాంగ్రెస్, బీజేపీల పుణ్యమా అని అభివృద్ధి మాయం, అంతా అవినీతిమయం..

ప్రజల బాధలు పట్టని బీజేపీ ఎమ్మెల్యే ఆర్మూర్ కు శాపం..

అభివృద్ధి, సంక్షేమం గిట్టని అధికార కాంగ్రెస్..

కాంగ్రెస్, బీజేపీలు ఆర్మూర్ కు పట్టిన అష్టదరిద్రమని మండిపాటు

ఈ రెండు పార్టీల అవినీతి, అక్రమాలకు, తప్పుడు పనులకు జనతా గ్యారేజ్ లో రిపేర్ చేస్తానని వార్నింగ్..

నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చిందో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్..

జిల్లా అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు జీవన్ రెడ్డి సవాల్..

పదేళ్ల అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్: 07 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళ పాలనలో స్వర్ణయుగంగా విరాజిల్లిన ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రెస్ సర్కార్ దిక్కుమాలిన పాలనలో పురోగతి కోల్పోయి అధోగతిపాలైందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. పదేళ్ళ బీ ఆర్ఎస్ పాలనలో రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన తాను ఆర్మూర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జీవన్ రెడ్డి ఆదివారం తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్ల కాలంలో ఏం చేశారో కాంగ్రెస్ నాయకులు, బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి లు చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి నిర్వాకం వల్ల నియోజక వర్గంలో అభివృద్ధి, ప్రజాసంక్షేమం మాయం కాగా కాంగ్రెస్ అధికార దురంహకారం రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధింపులు, వేధింపులకు పాల్పడుతూ నియోజకవర్గాన్ని అవినీతి మయం చేసిందని ఆయన ధ్వజమెత్తారు. రెండేళ్లలోనే ఆర్మూర్ అభివృద్ధి ఆమడ దూరం వెనక్కి పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.'కాంగ్రెస్ ది అవినీతి, బీజేపీది దుర్నీతి అని ఎండగట్టారు.ప్రజల బాధలు పట్టని బీజేపీ ఎమ్మెల్యే ఆర్మూర్ కు శాపంగా మారిందని. అభివృద్ధి, సంక్షేమం గిట్టని అధికార కాంగ్రెస్ నేతలు భూతాలుగా మారారన్నారు.ఆర్మూర్ అభివృద్ధికి ఆణాపైస తేలేని దద్దమ్మలు కాంగ్రెస్, బీజేపీల నాయకులని విమర్శించారు. బీజేపీకి వేసిన ఓటు ఆర్మూర్ ప్రగతికి చేటుగా పరిణమించిందని నియోజక వర్గం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన ఆర్మూర్ కు స్వర్ణయుగమైందన్నారు. కేసీఆర్ పదేళ్ళ పాలనలో దాదాపు రూ.3వేల కోట్ల నిధులు సాధించి ఆర్మూర్ నియోజక వర్గాన్ని తీర్చిదిద్దిన చరిత్ర తనదేనన్నారు. ఆర్మూర్ నియోజక వర్గంలో చేపట్టిన ఎత్తిపోతల పథకాలన్నీ తొలి సీఎం కేసీఆర్ ఇచ్చిన వేనని బీఆర్ఎస్ హయాం లో మంజూరైన పథకాలనూ తామే తెచ్చామని కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేసుకుంటున్నారన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన, బీజేపీ తెచ్చిన ఒక్క పథకం పేరు చెప్పగలరా అని ప్రశ్నించారు. పదేళ్లలో నేను సాధించిన వంద పథకాల పేర్లు గుక్కతిప్పుకోకుండా చెప్పగలనన్నారు. బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో ఆర్మూర్ నియోజకవర్గానికి ఒక్క విద్యుత్ సబ్సిడీలే రూ.320కోట్లు వచ్చాయని, నియోజకవర్గంలో 62 వేల మందికి రూ.2016, రూ.4016 చొప్పున ఆసరా పెన్షన్లు ఇచ్చానన్నారు. 62 వేల మందికి రైతుబంధు ద్వారా పెట్టుబడి సాయం ఇప్పించి .అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ చౌరస్తాలను సుందరికరించానన్నారు. 12వందల మందికి దళితబంధు స్కీమ్ ద్వారా 10 లక్షల చొప్పున ఇచ్చి వారికిష్టమైన యూనిట్లు పెట్టుకొని ఆత్మ గౌరవ పథకాలను ఎగరవేశాలన్నారు. ఆర్మూర్ లో వివిధ కులాలకు 17 ఫంక్షన్ హాళ్ల నిర్మాణం చేసి, 50వేల టిప్పర్ల మొరం తో సిద్ధులగుట్ట కు రూ. 20కోట్లతో ఘాటు రోడ్డు వేయించి, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశానని, సిద్ధులగుట్టను దేశంలోనే అధ్బుతమైన శివాలయంగా, పర్యాటక స్థలంగా తీర్చి దిద్దానని అన్నారు. 120 కోట్లతో పంచగూడ వంతెన కట్టించి నిజామాబాద్-నిర్మల్ జిల్లాల మధ్య 93 కిలో మీటర్ల దూరం తగ్గిందని, నియోజకవర్గమంతా 500 కోట్లతో రోడ్లు వేయించి, ఒక్క ఆర్మూర్ పట్టణంలోనే వంద కోట్ల రూపాయల వ్యయంతో రోడ్లు నిర్మించానన్నారు. పట్టణంలో రోడ్డు లేని గల్లీ లేదని, పట్టణంలో డివైడర్లు నిర్మించి పదేళ్ళ పాటు పెంచిన చెట్లను కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి లాలీపాప్ బొమ్మ కనపడాలని నరికించడం దారుణం అని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆర్మూర్- నిజామాబాద్, నిజామాబాద్- మాక్లూర్ కు రోడ్లు నిర్మించానాని, అర్టీసీ, ఆలూరు, వెల్మల్, నందిపేట్ సహా తొమ్మిదికి పైగా బైపాస్ రోడ్లు వేయించానాని చెప్పారు. దీని ఆధునీకరణకు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి రూ. 23కోట్లు మంజూరు చేయించానని ఆయన అన్నారు. ఈ దవాఖానలో రోజుకు 450 ఉచిత ప్రసవాలు జరిగి దేశంలోనే రికార్డు నెలకొల్పిందని, ఇప్పటికే 25 వేలకు పైగా ఉచిత ప్రసవాలు జరిగి కేసీఆర్ కిట్లు అందించామని జీవన్ రెడ్డి వివరించారు.. ఉచిత ప్రసవాల వల్ల ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున ఖర్చు తప్పిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆర్మూర్ వంద పడకల ఆస్పత్రి ఆలనా పాలనా లేక అనాథగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు ఉదయం తాను పలువురు బీ ఆర్ఎస్ నేతలతో కలిసి ఈ దవాఖాన సందర్శించి పరిస్థితిని పరిశీలించగా 44 మంది డాక్టర్లు ఉండాల్సి ఉండగా కేవలం ఇద్దరు మాత్రమే ఉన్నారని, 120మంది నర్సులకు గాను కేవలం ముగ్గురు నర్సులు మాత్రమే ఉన్నారని, నెల మొత్తంలో 22 డెలివరీలు కూడా జరగలేదని, కేసీఆర్ కిట్లు నిలుపుదల చేశారని, ఆసుపత్రిలో అవసరమైన మందులు కూడా లేవని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఆసుపత్రి లోని దయాలసిస్ సెంటర్ కూడా సరిగ్గా పని చేయక కిడ్నీ సంబంధిత రోగులు అవస్థలు పడుతున్నారన్నారు. కాగా నియోజకవర్గం వ్యాప్తంగా అనారోగ్యంతో బాధపడుతున్న 25వేల మందికి పైగా సీఎం ఆర్ ఎఫ్ నిధులు మంజూరు చేయించా. మరో అయిదు వేల మందికి ఎల్ వోసీ చెక్కులు ఇప్పించి వారి ప్రాణాలు కాపాడా. కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ ద్వారా ఒక లక్షా 116 రూపాయల చొప్పున ఇస్తూ 15వేల నుంచి 20వేల మంది పేదింటి ఆడ పిల్లల పెండ్లిండ్లు జరిపిన ఘనత దక్కిందన్నారు. కానీ ఈ పథకం కింద నగదుతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటతప్పి వధువులను మోసం చేసిందని జీవన్ రెడ్డి వెల్లడించారు. గుండ్ల చెరువు ట్యాంక్ బండ్ ను అభివృద్ధి చేసి, నాయీ బ్రాహ్మణ, రజక సోదరులకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని. పదేళ్లలో నేను తెచ్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి చెబితే రామాయణమంత. వింటే మహాభారతమంత' అని ఆయన పేర్కొన్నారు. రెండేళ్లలోనే ఆర్మూర్ ను అంధకారమయం చేసిన కాంగ్రెస్, బీజేపీలకు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.ప్రజల బాధలు పట్టని బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆర్మూర్ నియోజకవర్గానికి శాపమని, కనీసం ప్రభుత్వ చెప్రాసి కూడా కాని అధికార కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమం గిట్టని దరిద్రమని ఆయన దుయ్యబట్టారు. ఆర్మూర్ అభివృద్ధికి ఆణాపైస తేలేని దద్దమ్మ పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు అని జీవన్ రెడ్డి మండిపడ్డారు. పదేళ్ళ కేసీఆర్ ప్రభుత్వంలో సాదించిన ఆర్మూర్ అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చానని, అలాగే కాంగ్రెస్, బీజేపీ లు ఏ ఒక్క పథకాన్ని సాధించారో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీలు ఆర్మూర్ కు పట్టిన అష్టదరిద్రమని, ఆ రెండు పార్టీల నాయకులు ఒప్పుకొని ప్రజల ముందు ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పాలన్నారు. కేసీఆర్ ను మూడో సారి ముఖ్యమంత్రిని చేసేంతవరకూ ప్రజల మధ్యే ఉంటానని ఆయన శపథం చేశారు.నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చిందో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు జీవన్ రెడ్డి సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు పూజ నరెంధర్, సీనియర్ నాయకులు పోల సుధాకర్, రాజేశ్వర్ రెడ్డి,మీరశ్రావణ్, పృథ్వి(ప్రిన్స్), గణేష్,అజీమ్, అభిలాష్, లతీఫ్, రహమత్, సత్తర్ తదితరులు పాల్గొన్నారు.



# 'సలార్' తర్వాత ఓజీ ది గ్రేట్ : శ్రీయా రెడ్డి



ఓజీలో తన పాత్ర ప్రత్యేకత గురించి శ్రీయా రెడ్డి ఏదీ దాచడం లేదు. ఈ పాత్ర చాలా వాస్తవికమైనది.. కఠినమైనది అని అభివర్ణించారు. పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ తెరకెక్కిస్తున్న గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా ఓజీ రాక కోసం అభిమానులు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. ఎట్టకేలకు ఈ నెల చివరిలో సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. దే కాల్ హిమ్ ఓజీ- ఈ సీజన్ మోస్ట్ అవైటెడ్ చిత్రంగా సంచలనాలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో ఒక కీలక పాత్రలో నటించిన శ్రీయా రెడ్డి మాట్లాడుతూ.. -సలార్ తర్వాత ఇటీవల కాలంలో పోషించిన అత్యంత ప్రామాణికమైన నటప్రదర్శన ఓజీలో చూస్తారని తెలిపారు. ఓజీలో తన పాత్ర ప్రత్యేకత గురించి శ్రీయా రెడ్డి ఏదీ దాచడం లేదు. ఈ పాత్ర చాలా వాస్తవికమైనది.. కఠినమైనది అని అభివర్ణించారు. ఇది కమర్షియల్ డ్రామా అయినా కానీ, నా లుక్స్- పెర్ఫార్మెన్స్ రెండింటిలోనూ వాస్తవానికి దగ్గరగా ఉండటం సంతోషాన్నిచ్చిందని తెలిపింది.945 మందికి ఫుడ్ పంపిణీ వయసు, శరీరం బయటికి కనిపించే ప్యాకేజీలను నేను చూడను.. నేను ప్రామాణికమైన, అర్థవంతమైన, ఎగ్జయిట్ చేసే పాత్రలను పోషించగలిగినంత కాలం పాత్ర వయస్సు లేదా శారీరక స్వరూపం పట్టించుకోను అని తెలిపారు. కాంప్లికేటెడ్ లేదా డీటెయిల్డ్ పాత్రలను ఇష్టపడతానని అన్నారు. ప్రభాస్ సలార్ చిత్రంలో రాధా రామ మన్నార్ అనే డెప్త్ ఉన్న పాత్రలో నటించింది. ఓజీలో పాత్ర అంతకుమించి అలరిస్తుందని శ్రీయా రెడ్డి ప్రామిస్ చేస్తున్నారు. ఓజీలో పవన్ ఓజాస్ గంభీర అనే పాత్రలో నటిస్తున్నారు. విదేశాల నుంచి ముంబైకి భారీ మిషన్‌పై వచ్చే గ్యాంగ్ స్టర్ గా పవన్ నటిస్తున్నారు. ప్రియాంక అరుల్ మోహన్ మహిళా కథానాయికగా నటించగా, బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మి విలన్ ఓమి భావు పాత్రలో నటించారు. థమన్ సంగీతం అందించిన మూడు పాటలు విడుదల చేయగా అద్భుత స్పందన వచ్చింది.

## అమరన్ తో భారీ హిట్.. కానీ ఇప్పుడు నో సౌండ్.



రుక్మిణీ వసంత్ హీరోయిన్ గా నటించిన సినిమాలో విద్యుత్ జమ్వాల్, బిజు మీనన్, విక్రాంత్, షబీర్ కల్లరక్కల్ కీలక పాత్రలు పోషించారు. కోలీవుడ్ యంగ్ హీరో శివ కార్తికేయన్.. రీసెంట్ అమరన్ మూవీతో ఎలాంటి హిట్ అందుకున్నారో అందరికీ తెలిసిందే. 2014లో జమ్ముకశ్మీర్ లో ఉగ్రవాదులతో పోరాటం చేస్తూ అసువులు బాసిన వీరుడు మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత కథతో రూపొందిన ఆ సినిమా ఆడియన్స్ ను విపరీతంగా అలరించింది. రూ.335 కోట్లు సాధించింది. ఆ తర్వాత నెట్ ఫ్లిక్స్ ఓటీటీలోకి వచ్చి కూడా మంచి రెస్పాన్స్ అందుకుంది. దీంతో శివకార్తికేయన్ అప్ కమింగ్ చిత్రాలపై అందరి ఫోకస్ పడింది. ఇప్పుడు ఆయన మదరాసి మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సెప్టెంబర్ 5వ తేదీన సినిమా విడుదల కానుంది. యాక్షన్ ప్యాక్డ్ ఎంటర్టైనర్ గా మదరాసిని ఏఆర్ మురుగదాస్ తెరకెక్కించారు. రుక్మిణీ వసంత్ హీరోయిన్ గా నటించిన సినిమాలో విద్యుత్ జమ్వాల్, బిజు మీనన్, విక్రాంత్, షబీర్ కల్లరక్కల్ కీలక పాత్రలు పోషించారు. శ్రీ లక్ష్మీ మూవీస్ బ్యానర్‌పై ఎన్. శ్రీలక్ష్మి ప్రసాద్ నిర్మించారు. అయితే అమరన్ వంటి విజయం తర్వాత శివకార్తికేయన్ నటిస్తున్న సినిమా కావడంతో ఆడియన్స్, అభిమానులు అంతా అంచనాలు పెట్టుకున్నారు. అదే సమయంలో ప్రముఖ దర్శకుడు మురుగదాస్ కు కమ్ బ్యాక్ మూవీ అవుతుందని అంచనా వేశారు. ఎందుకంటే తుపాకీ, కత్తి, గజినీ వంటి బ్లాక్ బస్టర్ హిట్స్ ను సొంతం చేసుకున్న ఆయన.. కొంతకాలంగా సరైన హిట్ ను అందుకోలేకపోతున్నారు. అందుకే ఇప్పుడు మదరాసితో అలరిస్తారని.. కమ్ బ్యాక్ ఇస్తారని సినీ ప్రియులు ఊహించారు. అదంతా బాగానే ఉన్నా.. ఇప్పుడు సినిమాపై ఎలాంటి సౌండ్ లేదు. రిలీజ్ కు మరికొన్ని గంటల సమయమే ఉన్నా.. పెద్దగా మూవీ సందడి కనపడడం లేదు. తెలుగులో అలా అనుకుంటే కోలీవుడ్ లో పరిస్థితి అలాగే ఉంది. అక్కడ ఆయనకు మంచి క్రేజ్ ఉన్నా కూడా సినిమాపై బజ్ యావరేజ్ గా ఉందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అమరన్ తో రూ.300 కోట్ల హిట్ అందుకున్నా ఇప్పుడు సౌండ్ లేకపోవడం గమనార్హం. ఆ రేంజ్ హైప్ లేకపోవడం కాస్త కలవరపెట్టే విషయం. దీంతో అమరన్ కు వచ్చిన ఓపెనింగ్స్.. ఇప్పుడు రావడం కష్టంగా ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మౌత్ టాక్ పాజిటివ్ గా.. స్ట్రాంగ్ గా ఉంటే తప్ప సాలిడ్ వసూళ్లు రాబట్టదని అంచనా వేస్తున్నారు. మరి ఏం జరుగుతుందో.. సినిమా ఎలా ఉంటుందో వేచి చూడాలి.

## మరీ ఇంత 'ఎ' కంటెంట్ అవసరమా..?




ఎ సర్టిఫికెట్ వస్తే యూత్ ఆడియన్స్ ఖచ్చితంగా థియేటర్లకు క్యూ కడుతారని, ఫ్యామిలీ ఆడియన్స్ కి కూడా అలవాటే అన్నట్లుగా మాట్లాడు తున్నారు. కమర్షియల్ సినిమా అంటే మినిమం యూ/ఎ సర్టిఫికెట్ ఉండాల్సిందే అనేది ప్రస్తుత మాట. ఇక పెద్ద హీరోలు, ఇంకాస్త గట్టి కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటే ఎ సర్టిఫికెట్ రావాల్సిందే. గతంలో తమ సినిమాలకు ఎ సర్టిఫికెట్ వస్తే ఎక్కడ ఫ్యామిలీ ఆడియన్స్ దూరం అవుతారో అనే భయం ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం సినిమా వారి తీరు మారింది. ఎ సర్టిఫికెట్ వస్తే యూత్ ఆడియన్స్ ఖచ్చితంగా థియేటర్లకు క్యూ కడుతారని, ఫ్యామిలీ ఆడియన్స్ కి కూడా అలవాటే అన్నట్లుగా మాట్లాడుతున్నారు. హింసాత్మక సన్నివేశాలు, రక్తపాతం కనిపించే సన్నివేశాలు ఈ మధ్య కాలంలో సినిమాల్లో చాలా కామన్ అయింది. ఒకప్పుడు ఎ సినిమా అంటే అడల్ట్ కంటెంట్ మూవీ అనేది. కానీ ఇప్పుడు యాక్షన్ సీన్స్ కి కూడా ఎ ఇస్తున్నారు అంటే ఏ స్థాయిలో హింసను ఆ సినిమాల్లో చూపిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. బాలీవుడ్ నుంచి మరో భారీ యాక్షన్ మూవీ.. ఆ మధ్య వచ్చిన కొన్ని యాక్షన్ సినిమాలకు ఎ సర్టిఫికెట్ రావడం ద్వారా మంచి వసూళ్లు నమోదు అయ్యాయి. బాలీవుడ్‌తో పోల్చితే ఈ మధ్య కాలంలో సౌత్ ఇండియాలో ఎక్కువగా హింస ఉంది. సింపుల్ సినిమాలు తీసే మలయాళం ఇండస్ట్రీ వారు సైతం ఎ సినిమాలను తీస్తున్నారు అంటే ఏ స్థాయిలో ప్రేక్షకులు యాక్షన్‌ను ఇష్టపడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. హింసాత్మక సన్నివేశాలను కొందరు ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు.. కొందరు నార్మల్‌గా తీసుకుంటారు. ఓవరాల్‌గా హింస ఉండటం వల్ల పబ్లిసిటీ దక్కుతుంది, అంతే కాకుండా ప్రేక్షకుల అటెన్షన్‌ను ఎక్కువగా దక్కించుకోవచ్చు. అందుకే ఎ కంటెంట్ సినిమాలు ఈ మధ్య కాలంలో బాలీవుడ్‌లోనూ కామన్ అవుతున్నాయి అంటూ సినీ విశ్లేషకులు, ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. టైగర్ ష్రాఫ్ హీరోగా బాఘీ 4 మూవీ బాలీవుడ్ నుంచి రాబోతున్న బాఘీ ఫ్రాంచైజీ మూవీ బాఘీ 4 పై అంచనాలు భారీగా ఉన్నాయి. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకున్న బాఘీ ఫ్రాంచైజీ సినిమాలకు ఏమాత్రం తీసి పోకుండా బాఘీ 4 సినిమాను రూపొందించారు. కానీ ఇప్పటి వరకు లేని విధంగా బాఘీ 4 సినిమాలో హింసాత్మక సన్నివేశాలు చాలానే ఉన్నాయట. సెన్సార్ నుంచి వచ్చిన సమాచారం ప్రకారం సినిమాలోని కొన్ని సీన్స్‌ను చూసి మరీ ఇంత హింస అవసరమా అన్నట్లుగా ప్రశ్నించారట.

## విలనీగా అనుష్క సిద్ధం..ఛాన్స్ తీసుకునేది ఎవరు?




స్వీటీ అనుష్క ను వెండి తెరపై హీరోయిన్ గా చూసాం. కమర్శియల్ చిత్రాల్లో తానేంటే రుజువు చేసింది. స్వీటీ అనుష్క ను వెండి తెరపై హీరోయిన్ గా చూసాం. కమర్శియల్ చిత్రాల్లో తానేంటే రుజువు చేసింది. 'అరుంధరి', 'భాగమతి' లాంటి చిత్రాల్లో సోలో నాయికగా సత్తా చాటడం చూసాం. %-%బాహుబలి%-% ఫ్రాంచైజీలో యువరాణిగా అలరించింది. టాలీవుడ్ లో దాదాపు స్టార్ హీరోలందర్నీ కవర్ చేసింది. చిరంజీవి, బాలయ్య, పవన్ కళ్యాణ్ తప్ప అందరితో నటించింది. కమర్శియల్ హీరోయిన్ గా అనుష్క కొత్తగా సాధించాల్సింది ఇక్కడేం లేదు. వైవిధ్యమైన చిత్రాలు..పాత్రలతో ప్రయోగాలు చేయడం తప్ప! అంతకు మించి స్వీటీ తెపై చెప్పాల్సింది ఏమీ లేదు. రొటీన్ పాత్రలతో బోర్ ఫీలైన నటి: అందుకే తనలో రెండవ కోణాన్ని తెరపైకి తేవడానికి తాను కూడా సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది. హీరోయిన్ పాత్రలు పోషించి తాను కూడా బోర్ ఫీలవుతుంది. అందుకే వాటికి భిన్నంగా ఉండే ప్రతి నాయిక పాత్రలు పోషించాలని ఉందన్న విషయాన్ని ఓపెన్ గా షేర్ చేసింది. అవును ఈ సంగతి తానే స్వయంగా రివీల్ చేసింది. వెండి తెరపై విలనీగా అలరించాలని ఉందని మనసులో మాటను బయట పెట్టింది. ఈ తరహా పాత్రలకు అనుష్క అన్నిరకాలుగా అర్హురాలే. ఎత్తుకు ఎత్తు..బరువుకు బరువు గల నటి. వాళ్లిద్దరి తర్వాత ఆమె: ప్రతి నాయిక ఆహార్యంలోనూ అదిరిపోతుంది. ఆమె ఇమేజ్ కు తగ్గ విలనీ పాత్ర పడిందంటే? అందులో అనుష్క మంచి నటిగా ఆరితేరుతుంది. అసలే టాలీవుడ్ లో విలన్ల కొరత ఉండనే ఉంది. అందులోనూ లేడీ విలన్లు అంటే ఒక్కరూ కూడా కనిపించదరు. అనుష్క లాంటి నటి విలన్ అయితే చాలా మందిని రీప్లేస్ చేస్తుంది. మేల్ విలన్స్ ను చూసి చూసి తెలుగు ప్రేక్షకులు కూడా బోర్ ఫీలవుతున్నారు. రమ్య కృష్ణ తర్వాత నీలాంబరి రేంజ్ లో ఎవరూ సక్సెస్ అవ్వలేదు. ఎవరు తీసుకుంటారా ఛాన్స్: ఆ తర్వాత కొంత మంది నటీమణులు నెగిటివ్ పాత్రలు పోషించారు గానీ పెద్దగా పండలేదు. రమ్యకృష్ణ తర్వాత తమిళ నటి వరలక్ష్మి కొన్ని చిత్రాల్లో ది బెస్ట్ పెర్ఫార్ మెన్స్ తో అదర గొట్టింది.

## కూలీ ఓటీటీలోకి వచ్చేదప్పుడే!




కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన సినిమా కూలీ. ఈ సినిమాలో భారీ తారాగణం నటించింది. బాలీవుడ్ నుంచి ఆమిర్ ఖాన్ ఈ సినిమాలో ఓ గెస్ట్ రోల్ చేయగా, టాలీవుడ్ నుంచి కింగ్ నాగార్జున కూలీలో విలన్ గా నటించారు. కన్నడ స్టార్ ఉపేంద్ర, మలయాళ నటుడు సౌబిన్ షాహిర్ కూలీలో కీలక పాత్రల్లో నటించారు.భారీ క్యాస్టింగ్ తో తెరకెక్కిన ఈ సినిమాపై రిలీజ్ కు ముందు భారీ అంచనాలున్నాయి. కోలీవుడ్ నుంచి మొదట రాబోయే రూ.1000 కోట్ల సినిమా ఇదేనని కూలీ సినిమాపై చాలానే ఆశలు పెట్టుకున్నారు తమిళ ఆడియన్స్. కానీ రిలీజ్ తర్వాత వారి అంచనాలన్నీ తారుమారయ్యాయి. కూలీ సినిమాకు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితం దక్కలేదు.దీంతో ఈ సినిమాకు మిక్స్డ్ టాక్ వచ్చింది. అయితే టాక్ ఎలా ఉన్నా కూలీ మూవీ వరల్డ్ వైడ్ గా రూ.500 కోట్లు వసూలు చేసింది. ఆగస్ట్ 14న ప్రేక్షకుల ఇండిపెండెన్స్ డే కానుకగా ప్రేక్షకుల ముందుకొచ్చిన కూలీ సినిమా బాక్సాఫీస్ వద్ద యావరేజ్ గా నిలవగా, ఈ సినిమా ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా అని ఓ వర్గం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈ నేపథ్యంలోనే కూలీ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్ గురించి అప్డేట్ వచ్చింది. సెప్టెంబర్ 11నుంచి ప్రైమ్ వీడియోలో కూలీ సినిమా రిలీజ్ కానున్నట్టు మేకర్స్ వెల్లడిస్తూ ఓ స్పెషల్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూలీ సినిమా సెప్టెంబర్ 11 నుంచి స్ట్రీమింగ్ కానుందని ప్రైమ్ వీడియో వెల్లడించింది. శృతి హాసన్, సత్యరాజ్ కీలకపాత్రలో నటించిన కూలీ సినిమాలో పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ చేయగా సన్ పిక్చర్స్ సంస్థ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మించిన విషయం తెలిసిందే.

## మా ఇద్దరికీ చాలా పోలీకలున్నాయి



దుల్కర్ సల్మాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఎంతో మంది అమ్మాయిలకు రాకుమారుడు ఈయన. దుల్కర్ సల్మాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఎంతో మంది అమ్మాయిలకు రాకుమారుడు ఈయన. మలయాళ హీరో అయినప్పటికీ తెలుగులోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు దుల్కర్. ఓకే బంగారం సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన దుల్కర్ అప్పట్నుంచి తన ప్రతీ సినిమానూ తెలుగులోకి డబ్ చేస్తూ వస్తున్నారు. టాలీవుడ్ లో వరుస హిట్లతో దూసుకెళ్తున్న దుల్కర్ తెలుగులో తనకు మంచి ఆదరణ ఉందని గుర్తించిన దుల్కర్ మహానటి సినిమాలో జెమినీ గణేషన్ గా జీవించి ఎంతో మందిని మెప్పించారు. తర్వాత సీతారామం సినిమాతో రామ్ గా ఎంతో మంది మనసుల్ని గెలుచుకున్న దుల్కర్, రీసెంట్ గా లక్కీ భాస్కర్ తో మరో మంచి సక్సెస్ ను అందుకుని సక్సెస్‌ఫుల్ గా దూసుకెళ్తున్నారు. అయితే ఓ వైపు హీరోగా నటిస్తూనే దుల్కర్ తన బ్యానర్ లో సినిమాలు నిర్మిస్తారనే విషయం తెలిసిందే. సూపర్ హిట్ గా దూసుకెళ్తున్న కొత్త లోక తాజాగా దుల్కర్ తన సొంత బ్యానర్ అయిన వేఫేరర్ ఫిల్మ్స్ లో కొత్త లోక అనే సినిమాను తెరకెక్కించగా ఆ సినిమా సూపర్ హిట్ గా నిలిచి మంచి కలెక్షన్లతో బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తుంది. కేవలం మలయాళంలోనే కాకుండా తెలుగులో కూడా ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుంది. రీసెంట్ గా ఈ సినిమా సక్సెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించగా అందులో దుల్కర్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆ హీరోయిన్ నాకు చెల్లి దుల్కర్ లాంటి అందమైన హీరో ఓ హీరోయిన్ గురించి మాట్లాడుతూ ఆమె తన చెల్లి లాంటిదన్నారు. కొత్త లోక హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్ తనకు చెల్లి లాంటిదని, గత జన్మలో తామిద్దరూ ట్విన్స్ గా పుట్టి ఉంటామని అన్నారు. తనకు, కళ్యాణికి సేమ్ వర్రీస్, సేమ్ ఇన్‌సెక్యూరిటీస్ ఉంటాయని, చాలా విషయాల్లో ఇద్దరం సిమిలర్ గా ఉంటామని దుల్కర్ చెప్పగా ఇప్పుడాయన మాటలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక కొత్త లోక సినిమా విషయానికొస్తే డొమినిక్ అరుణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆగస్ట్ 28న రిలీజైంది. ఫస్ట్ షో నుంచే ఈ మూవీకి మంచి టాక్ రాగా, మొదటి రోజే కొత్త లోక రూ.2.7 కోట్లు కలెక్ట్ చేసింది. సుమారు రూ.30 కోట్లతో తెరకెక్కిన ఈ సినిమా ఇప్పటికే నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లకు భారీ లాభాల్ని తెచ్చిపెట్టింది

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559